Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12

ఆదివారం, 16 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు ముఖ్యమంత్రి రేవంత్

### రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. 50 వేల మందితో సభ..

జనగామ, మార్చి 15 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆదివారం రానున్నారు. నియోజకవర్గంలో రూ. 800 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నాయి. సీఎం సభ కోసం జనాన్ని తరలించేందుకు అధికారులు 260 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేస్తున్నారు. సభకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు.

# వాళ్లు రాసింది.. మరణ శాసనమే!



**అప్పులు తప్పులు చేసి పారిపోయారు!!**
**కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు సరేనన్నారు..**
**కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎన్నిగంటలైనా చర్చిద్దాం**
**15 నెలల్లో మేం చేసిన అప్పు రూ. 4 వేల కోట్లే**
**రికార్డు స్థాయిలో రుణమాఫీ చేశాం**
**ప్రధాని మోదీని బడేభాయ్ అని పిలిస్తే తప్పేముంది?**
**ఇంకా 300 సార్లునా ఢిల్లీకి పోతా ..**
**అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు**
**సమాధానం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 15:** కృష్ణాజలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి బీఆర్ఎసే ప్రధాన కారణం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణాజలాలను ఏపీకి అప్పనంగా అప్పగించింది కేసీఆర్, ఆయన అల్లుడు హరీశ్‌రావేనని చెప్పారు. తద్వారా తెలంగాణకు, ఇక్కడి రైతాంగానికి శాశ్వతంగా మరణశాసనం రాశారని సీఎం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల విధ్వంసాన్ని, నియంతృత్వాన్ని పారదోలిన ప్రజలు మార్పును కోరుకొని తమను ఆశీర్వదించారన్నారు. శనివారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షంపై తీవ్రస్థాయిలో ఆయన స్పందించా రు. తమ సర్కారు చేస్తున్న ప్రతి పనికి వారు మోకాలడ్డుతున్నారని దుయ్యబట్టారు. తమ విధానాలపై రేబిస్ వ్యాక్సిన్ రియాక్షన్ ఇచ్చినట్లు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నార న్నారు. దాదాపు 2.30 గంటలపాటు సాగిన సీఎం ప్రసంగం కృష్ణా జలాలు, కేసీఆర్, బీఆర్ఎస్‌పై విమర్శలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రధానాంశాలుగా సాగింది. కృష్ణాజలాల విషయంలో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు వస్తే.. 'తెలంగాణకు 299 టీఎంఎసీలు చాలని ఢిల్లీలో కేంద్ర మంత్రి ఉమాభారతి సమక్షంలో.. వాళ్లు నిత్యం తిట్టిపోసుకునే నాటి ఏపీ సీఎం చంద్రబాబు ముందు ఈ మామ, అల్లుడు మోకరిల్లి.. ఏపీకి 512 వాడుకోవచ్చని సంతకాలు పెట్టింది నిజం కాదా?' అని ప్రశ్నించారు. తమకు కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మాత్రమే చాలని 2021లో మరోసారి కేసీఆర్ శాశ్వతంగా సంతకాలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము అధికారంలోకి రాగానే ఆ ఒప్పందాలను రీఓపెన్ చేశారమన్నారు. పరివాహక ప్రాంతాన్ని లెక్కగడితే తెలంగాణకు 68 శాతం కృష్ణా జలాలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకే గతంలో చేసిన ఒప్పందాలను తిరగరాయాల్సిందేని, తెలంగాణకు 70శాతం కృష్ణా జలాలు కేటాయించాలని కేంద్రంలో చర్చలు జరుపుతున్నామన్నారు. దీనిపై ఇప్పటికే కేఆర్ఎంబీతో - మిగతా 2వ పేజీలో



## బేగం పేట రైల్వేస్టేషన్‌లో ఉద్యోగులందరూ మహిళలే..

**ప్రధాని మోదీ స్టేషన్‌ను మహిళలకు అంకితమిస్తారు..**
**ఎయిర్‌పోర్ట్‌ను తలపించే విధంగా స్టేషన్‌ను తీర్చిదిద్దుతాం..**
**ఓట్ల కోసమే డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం స్టాలిన్ తప్పుడు ప్రచారం**
**ఐదేళ్ల పాలనలో స్టాలిన్ తమిళ భాష కోసం ఏం చేశారు?**
**కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 15:** బేగంపేట రైల్వేస్టేషన్ పరిధిలో పనిచేసే సెక్యూరిటీగార్డు నుంచి ఉన్నతాధికారి వరకు అందరూ మహిళలేనని, అందుకే ప్రధాని మోదీ స్టేషన్‌ను మహిళాలోకానికి అంకితమివ్వాలనుకుంటున్నారని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట రైల్వేస్టేషన్ పరిధిలో చేపడుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైల్వేస్టేషన్ పరిధిలో ప్రస్తుతం రూ.26 కోట్లతో తొలి విడత పనులు జరుగుతున్నాయని, త్వరలో రూ.12 కోట్లతో రెండో విడత పనులు చేపడతామని స్పష్టం చేశారు. స్టేషన్‌ను ఎయిర్‌పోర్ట్‌ను తలపించే విధంగా తీర్చిదిద్దుతామని హామీఇచ్చారు. కేంద్రం తన రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించిందని, ప్రస్తుతం రాష్ట్ర పరిధిలో రూ.39 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కవచ్ అభివృద్ధిలో సికింద్రాబాద్ దేశానికే కేంద్ర బిందువుగా నిలుస్తుందన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి రైళ్లను తగ్గించి చర్లపల్లి జంక్షన్‌కు ఎక్కువ రైళ్లు కేటాయిస్తామని వివరించారు. చర్లపల్లికి అప్రోచ్ రోడ్డు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎప్పటి నుంచో కోరుతున్నామని, అయినప్పటికీ సీఎం - మిగతా 2వ పేజీలో

## రుణమాఫీ పూర్తి కాలేదు! X రైతులకిచ్చిన ప్రతి పైసా లెక్క చెప్తాం..



### రుణమాఫీ పూర్తి కాలేదు!
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 15:** రాష్ట్రం లో వంద శాతం రుణమాఫీ కాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యానించారు. తన నియోజకవర్గమైన జనగామలోనూ ఇదే జరిగిందని, ఒకవేళ వందశాతం రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే తాను ముక్కునేలకు రాస్తానని సవాల్ విసిరారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికే కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. కృష్ణా జలాల వాటా రాబట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగింపుపై ఆయన అభ్యంత రం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు

**రైతులకిచ్చిన ప్రతి పైసా లెక్క చెప్తాం..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, మార్చి 15:** బీఆర్ఎస్ ప్రభుత్వం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణంలోనూ రైతు రుణమాఫీ, రైతు భరోసాకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శిస్తామని వెల్లడిం చారు. ప్రతి పైసాకు లెక్క చెప్తామని స్పష్టం చేశారు.

## భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం



**బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**చార్మినార్, మార్చి 15:** తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామని కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీలు స్పష్టం చేస్తారు. కరీంనగర్ పట్టభద్రు ల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణా రెడ్డి శనివారం ఓల్డ్ సిటీలోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్‌పర్సన్ శశికళ వారిని సాదరంగా ఆహ్వానించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీని కాద ని మేధావులు, విద్యావంతులు బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కేంద్ర సహాయమంత్రి బండి సంజ య్ చార్మినార్ అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం.. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే మాట నిలబెట్టుకుంటా మన్నారు. ఇటీవల గ్రూప్ పరీక్ష ల్లో చాలా అవకతవకలు జరిగాయని, ప్రభు త్వం స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంఐఎం-కాంగ్రెస్‌ది ఫెవికాల్ బంధం

**మోదీతో రేవంత్ దోస్తీ.. మాతో కుస్తీ: బీజేపీ ఎమ్మెల్యేలు**

అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని బీజేపీ ఎమ్మెల్యేలు విమర్శించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, సూర్యనారాయణ మాట్లాడారు. తమ నియోజకవర్గాల్లోని సమస్యలపై సీఎం, మంత్రులను కలిసినా పట్టించుకోలేదని.. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అడిగిన వెంటనే సీఎం స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన తెలంగాణకు ముఖ్యమంత్రినా..? లేక ఎంఐఎంకా..? అని ప్రశ్నించారు.

**కొమ్మాల జాతర ప్రభబండ్ల ఊరేగింపులో**

## బీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహీ

**ఇరు పార్టీల కార్యకర్తల మధ్య చెలరేగిన వివాదం**
**పరిస్థితి ఉద్రిక్తతం.. పోలీసుల లాఠీచార్జి**



**జనగామ, మార్చి 15:** వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం లో జరిగిన కొమ్మాల జాతరలో రాజకీయ ఘర్షణ తలెత్తింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రభ పోటాపోటీగా ప్రభ బండ్లను ఊరేగించడం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. కొమ్మాల గుట్ట సొరికలో వెలసిని శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతరను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో శనివారం జాతర వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి ఈ జాతరకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు ప్రతి ఏటా ప్రత్యేక ఆకర్షణ. ఇందుకోసం వివిధ రాజకీయ పార్టీలు పోటీ పడడం సహజం. ఇందులో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ప్రభ బండ్ల ఊరేగింపు జరిగింది. ఈ క్రమంలో ఇరు పార్టీల ప్రభ బండ్లు తారసపడడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలను ఝుళిపించారు. దొరికిన వారిని దొరికినట్టు చితకబాదారు. ప్రభ బండ్ల ఊరేగింపులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి పాల్గొనగా ఇరు పార్టీల కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 16 మార్చి, 2025

# బేగంపేట రైల్వేస్టేషన్‌లో ఉద్యోగులందరూ మహిళలే..

(మొదటి పేజీ తరువాయి)

నుంచి స్పందన లేదని దుయ్యబట్టారు.

**డీలిమిటేషన్‌తో లోక్‌సభ సీట్లు తగ్గవు:** డీలిమిటేషన్‌తో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని తమిళనాడు సీఎం స్టాలిన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. సీట్లు ఏ మాత్రం తగ్గవని ఆయన స్పష్టం చేశారు. స్టాలిన్ హిందీ అనే అంశాన్ని లేవనెత్తుకుని దక్షిణాది ప్రజలను రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. తమిళనాడు ఎన్నిక లు సమీపిస్తున్నందున స్టాలిన్ ఓటు రాజకీయాలకు తెరతీశారని దుయ్యబట్టారు. ఐదే ళ్లు తమిళ ప్రజల కోసం ఏమీ చేయని స్టాలి న్, ఇప్పుడు ప్రజలను రెచ్చగొట్టే పనిపెట్టుకున్నారని ఆరోపించారు. స్టాలిన్ తమిళభాష కోసం ఏం చర్యలు తీసుకున్నారని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం ఎవరిపైనా హిందీని బలవంతంగా రుద్దబోదని స్పష్టం చేశారు.

# రాయలసీమ ఎత్తిపోతలకు.. పర్యావరణ అనుమతి నిరాకరణ

## మళ్లీ విధి విధానాల జారీకి కేంద్రం నిర్ణయం
## ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం
## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 15:** శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటిని తరలించడానికి ఉద్దేశించిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర అటవీ శాఖ నిపుణుల మదింపు కమిటీ(ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) అనుమతిని నిరాకరించింది. గతనెల 27న వివిధ ప్రాజెక్టుల అనుమతి కోసం జరిగిన ఈఏసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు మళ్లీ అనుమతి కోసం విధివిధానాల (టర్మ్ అండ్ రిఫరెన్స్)ను జారీ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ పర్యావరణ అనుమతి ఇవ్వరాదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖలు రాశారు. నేరుగా కలిసి, ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. దీంతో.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతిని నిరాకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను అక్రమంగా తరలించడానికి చేపట్టిన ఈ పథకానికి పర్యావరణ అనుమతి నిరాకరించడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమంటూ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. "రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కలిశాం. వాస్తవాలను వివరించాం. ఎన్‌జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి, రాయలసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మిస్తోందనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం వల్లే.. పర్యావరణ అనుమతి ఆగిపోయింది. రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకోకపోతే తెలంగాణలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తేవి" అని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

## సభలో మంత్రి ఉత్తమ్ పచ్చి అబద్ధాలు
## మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత హరీశ్



**హైదరాబాద్, మార్చి 15:** కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ ఆరోపించారు. "నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణకు 299 టీఎంసీల వాటా వచ్చింది. రాష్ట్రంలో 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి తెలంగాణకు ఆ మేరకే తాత్కాలికంగా కేటాయించారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెసదే" అన్నారు. అసెంబ్లీ లాబీలో హరీష్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడితే ఉత్తమ్ పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. పీజేఆర్ తప్ప తెలంగాణ కాంగ్రెస్ నాయకులెవరూ పోతిరెడ్డిపాడును వ్యతిరేకించలేదని అన్నారు. 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేశామని, మంత్రి పదవులు వదులుకున్నామని ప్రస్తావించారు. ఉత్తమ్ చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారన్నారు. సెక్షన్ 3ని సాధించింది కేసీఆరేనని, 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద స్టే తెచ్చింది బీఆర్ఎస్ అన్నారు. ప్రస్తుతం నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెసేనని ఆరోపించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మంకి నీళ్లు వస్తున్నాయని చెప్పారు. ఉత్తమ్ హుజూర్‌నగర్‌కి అన్యాయం చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారన్నారు.

# తెలంగాణలో సంగీత దర్శకులు లేరా?

## 'జయజయహే తెలంగాణ' ఆంధ్రా వ్యక్తితోనా?
## సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు
## శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, మార్చి15:** 'జయజయహే తెలంగాణ' గీతానికి ఆంధ్రా వ్యక్తితో సంగీతం చేయిస్తారా? ఇది సరికాదు, తెలంగాణలో సంగీత దర్శకులు లేరా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడం బాగాలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి లేరని, అందుకే ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన నిర్ణయాలు ఉండటం లేదని, ముఖ్యమంత్రికి తెలంగాణ ఆత్మ లేదని విమర్శించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం వ్యవహరిస్తున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై శాసనమండలిలో కవిత మాట్లాడుతూ.. రికార్డు స్థాయిలో వరి పండిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారని వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే 2.6 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ముందు కేవలం 64 మెట్రిక్ టన్నుల వరి పండేదని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోందని, మేడిగడ్డను బూచిగా చూపించి మొత్తం తెలంగాణ పంటలను ఎండబెట్టడం సబబుకాదన్నారు. ఇప్పటికీ సంపూర్ణ రుణమాఫీ కాక అనేక రైతు కుటుంబాలు బాధ పడుతున్నాయని, రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తేనే రైతులందరికీ రుణమాఫీ పూర్తి అవుతుందని, కానీ కేవలం రూ.20 వేల కోట్లతో రుణమాఫీ పూర్తయిందని గవర్నర్‌తో చెప్పించి ఆయనను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. కళ్యాణలక్ష్మీ పథకం కింద తులం బంగారం ఇవ్వకుండానే మహాలక్ష్మీ పథకం ఎలా పూర్తవుతుందని ఆమె ప్రశ్నించారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

## కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే.. డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...
## దక్షిణాధికి అన్యాయం జరుగుతుంది? కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి..
## 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా? 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?..
## హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారినా చర్యలేవి?.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్..
## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే.. బీఆర్ఎస్‌ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర..
## ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి.. కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....



తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ లో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాదించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. ఈరోజు కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే....

**రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ....**

రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భ్రుతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

**జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....**

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్‌ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

**డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ....**

జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము లేదు. లేనిపోని సమస్యలను సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ.....**

హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు. నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# వాళ్లు రాసింది.. మరణ శాసనమే!

(మొదటి పేజీ తరువాయి)

పాటు సుప్రీంకోర్టుకు కూడా వెళ్లామన్నారు. కృష్ణా జలాల కోసం తాము కొట్లాడుతుంటే, బీఆర్ఎస్ తప్పిదాలు ఎక్కడ బయపడుతాయోనని అబద్ధాలు చెబుతూ.. ఎదురుదాడికి దిగుతున్నారని సీఎం మండిపడ్డారు. దేశ చరిత్రలో అతితక్కువ కాలంలో 57, 924 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగం 22.9శాతం ఉంటే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 18.1శాతానికి తగ్గించామన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. కేంద్రంతో సంత్ససంధాలను ఏర్పరుచుకుంటే తప్పేంటని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటివరకు తాను 32 సార్లు ఢిల్లీకి వెళ్లానని, ప్రతిసారి తాను ఢిల్లీ వెళ్లినప్పుడు బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైన 300 సార్లు ఢిల్లీ వెళ్తానని సీఎం చెప్పారు. మూడుసార్లు ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు నిధులు అడిగానని అన్నారు. దేశ ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముందని నిలదీశారు. దేశ ప్రధానిగా ఆయన తనకు బడేభాయ్ అని సీఎం ఉద్ఘాటించారు. తను ప్రధానిని బడేభాయ్ అంటే తప్పేమిటని ప్రశ్నించారు.

**కమీషన్లకు కక్కుర్తిపడిన కేసీఆర్**

కమీషన్లకు కక్కుర్తిపడిన కేసీఆర్.. జూరాలను రెండు టీఎంసీల నుంచి ఒక టీఎంసీకి తగ్గించారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఒకవైపు పోతిరెడ్డిపాడును నాటి కాంగ్రెస్ నేత పీజేఆర్ వ్యతిరేకిస్తూంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని, నాడు బీఆర్ఎస్ సహకరించకపోతే పోతిరెడ్డిపాడు పొక్క పెద్దదయ్యేదా? అని ప్రశ్నించారు. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కేసీఆర్.. ఏపీ ప్రాజెక్టులకు సహకరించారని, మరి రాజకీయ భిక్ష పెట్టి, 2009లో పల్లకీలో పార్లమెంట్‌కు పంపిన పాలమూరును పడావుపెట్టారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**'మార్చురీ' వ్యాఖ్యలపై సీఎం క్లారిటీ**

సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల 'స్ట్రేచర్', 'మార్చురీ' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలు కేసీఆర్ ఉద్దేశించి చేశారని బీఆర్ఎస్ చేసిన విమర్శలపై అసెంబ్లీ వేదికగా సీఎం క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌కు స్టేచర్‌పై ఉన్న శ్రద్ధ.. తెలంగాణ ఫ్యూచర్‌పై లేదని మండిపడ్డారు.

**గవర్నర్ వ్యవస్థను అగౌరవపర్చిన బీఆర్ఎస్**

రాజ్యాంగ వ్యవస్థలను అందరూ గౌరవించాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాన్నే గవర్నర్ ప్రసంగిస్తారని, తాము చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల గురించి గవర్నర్ ప్రసంగంలో చేర్చామన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నవాళ్లకు ఇది తెలియదా? అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్ ప్రెస్‌మీట్‌లా ఉందని బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. అవగాహన లేనివాళ్లు.. మంత్రులుగా చేశామని చెప్పుకోవడానికి వారికి అర్హత ఉందా అని నిలదీశారు. గత ప్రభుత్వం హయాంలోని గవర్నర్ ప్రసంగాన్ని మంత్రివర్గం ఆమోదించలేదా? అని ప్రశ్నించారు.

దుబాయ్ ఫైల్స్ గుట్టు విప్పుతా..

త్వరలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుబాయ్ ఫైల్స్ గుట్టు విప్పుతానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దుబాయ్‌లో కేటీఆర్ మిత్రుడు చనిపోతే, శవాన్ని కూడా ఇండియాకు తీసుకురాకుండా అక్కడే అంత్యక్రియలు చేశారన్నారు. దుబాయ్ నుంచి అన్ని రికార్డులు తెప్పించానని, సమయం వచ్చినప్పుడు బయటపెడుతానన్నారు. తాము యువత కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, కానీ బీఆర్ఎస్ తమ లాగా ఆలోచించిందా? అని ప్రశ్నించారు.

## రూ. 57,84,125

### ఇది 15 నెలల కేసీఆర్ జీతం
### సెక్యూరిటీ లెక్కలు కలిపితే ఇంకా ఎక్కువే
### ఆయన శాసనసభకు వచ్చింది రెండు సార్లే

ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రావకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తంచేసారు. ఆయన 15 నెలల్లో కేవలం రెండు రోజులు మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారని పేర్కొన్నారు. ఆయన రెండు రోజులు వచ్చి.. రూ. 57,84,125 వేతనం తీసుకున్నారని చెప్పారు. సెక్యూరిటీతో కలిపి ఆయన మొత్తం ఇంకా ఎక్కువే ఉం టుందని అన్నారు. ఎమ్మెల్యే కూడా ప్రభుత్వం ఉద్యోగితో సమానమని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని, కానీ కేసీఆర్ అందుకు విరుద్ధం గా వ్యవహరిస్తున్నారన్నారు. తాము తల్చుకుంటే కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించగలమని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ జీత భత్యాలను తీసుకొని ప్రజలను వారి ఖర్మకు వదిలేసే నాయకుడు కేసీఆర్ అన్నారు.

## తోడ్కలు తీస్తా.. గుడ్డలూడదీసి తంతా

### సోషల్ మీడియాపై సీఎం మండిపాటు

సోషల్ మీడియాలో కొందరు హద్దు మీరుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజకీయాల్లో ఉన్నది తానని, తనపై విమర్శలు చేయకుండా ఇంట్లో వాళ్లను దూషిస్తే ఊరుకునేది లేదని స్ప ష్టం చేశారు. ఏది పడితే అది మాట్లాడేవారు జర్నలిస్టులా? అని ప్రశ్నించారు. భూభారతి విషయంలో విమర్శలు చే స్తూ.. తనను, తన భార్య, బిడ్డలను కొంద రు విమర్శలు చేస్తూ పెట్టిన పోస్టులపై ఆయన మండిపడ్డారు. కుటుంబ సభ్యులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే తోడ్కలు తీస్తానని, గుడ్డలూడదీసి తంతా అని ఘాటుగా స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే.. చ ట్టప్రకారం అన్ని రకాల చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టు చేసిన వారిని అరెస్టు చేస్తే బీఆర్ఎస్ నాయకులకు వచ్చిన సమస్య ఏంటని ప్రశ్నించా రు. జర్నలిస్టు ముసుగులో తనను, ఇం ట్లో ఉన్న మహిళలను తిడితే తాను ఉపేక్షించేది లేదన్నారు. వారి ఇళ్లలోని మహిళ లను అంటేఊరుకుంటారా? వారి అమ్మ, చెల్లిని అంటే ఊరుకుంటారా? తన భార్యాబిడ్డలను అంటే తనకు బాధ ఉండదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏ సంస్కృతి వైపు వెళుతోంది? భవిష్యత్ తరాలకు ఇదే చెబుతారా? అని నిలదీ శారు. ఇలాంటి సంస్కృతిని ఉప్పపాతరేస్తానని స్పష్టంచేసారు. ప్రజా జీవితంలో ఉన్నాను కాబట్టి ఓపిక పడుతున్నానని, భాషను వింటే రక్తం మరుగుతోందన్నారు.

# తెలంగాణలో బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యస్థాపనకై 'మా భూమి రథయాత్ర'



హైదారాబాద్: మార్చ్ 15బీ( వాయిస్ టూ డే): తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకై ఒక లక్ష కిలోమీటర్ల 'మా భూమి రథయాత్ర'ను నిర్వహిస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహారాజ్ తెలిపారు. శనివారం బర్కత్పురలోని ధర్మసమాజ్ పార్టీ కార్యాలయంలో 'మా భూమి రథయాత్ర' పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర ఆదిలాబాద్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14వ తేదీన ప్రారంభమై 11 జూలై 2028న హైదరాబాద్లో ముగుస్తుందని తెలిపారు. 3 సంవత్సరాల 3 నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని, యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్ జింఖాన గ్రౌండ్స్లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 10వేల కార్ల ర్యాలీ కాన్వాయితో ఈ యాత్ర ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 90శాతం జనాభా కల్గిన బీసీ, ఎస్సీ, ఎస్టీ పీడిత ప్రజానీకానికి కావాల్సింది. రాజ్యాధికారమని, ఆ రాజ్యాధికారం ఈ ప్రజలకు దక్కడానికి మా భూమి రథయాత్రను చేపట్టినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 80శాతం రిజర్వేషన్లు బీసీ,ఎస్సీ,ఎస్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 50శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు పంపించాలని అన్నారు. బడ్జెట్ లో విద్యకు 30శాతం, వైద్యానికి 30శాతం, ఉపాధికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మా భూమి రథయాత్ర ద్వారా తెలంగాణలో ఉన్న 33 జిల్లాలు, 612 మండలాలు, 12 వేల గ్రామాలలో 3.5కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలను కలిసి వారిని చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో రెడ్లు ఐదుశాతం కూడా లేరని తేలిపోయిందని, 80శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఉన్నారని తెలిపారు. 5శాతం ఉన్న రెడ్డి ముఖ్యమంత్రి దిగిపోయి 80శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ముఖ్యమంత్రి పీఠం అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నేతలు దుర్గాప్రసాద్, తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ప్రతినిధులు రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్ యాదవ్ రాసాల, అబ్దుల్ రెహమా, సాయిబాబా, హరిష్ గౌడ్ పాల్గొన్నారు.



## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

హైదారాబాద్: మార్చ్ 15: (వాయిస్ టూడే): బీసీలు రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యంగా ఉద్యమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. కోల జనార్ధన్ అధ్యక్షతన కాచిగూడలోని అభినందన్ గ్రాండ్లో ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, టీ టీడీపీ జాతీయ నాయకులు అరవింద్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేతలు గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు సామాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా రావాల్సిన వాటా మర్యాదగా ఇవ్వాలని, లేని పక్షంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టనున్న బీసీ బిల్లుకు అన్ని పార్టీలు పూర్తిస్థాయిలో మద్దతు పలకాలని, లేని పక్షంలో ఆయా పార్టీలకు బీసీలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని అన్నారు. దేశ జనాభా గణనలో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మన ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, తంగెళ్లముడి నందగోపాల్, ఉదయ్నత, సుందర్ రాజ్, వంశీకృష్ణ, వేణు, సుధాకర్, మణికంఠ పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో ఈ నెల 19-03-2025 నుండి 27-03-2025 వరకు జరగబోయే శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవం వాల్ పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాట శ్రీనివాస్ గౌడ్ ని మహోత్సవానికి పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.



## ఇఫ్తార్ ఏ దావత్...



జూబ్లీహిల్స్ 15 మార్చ్( వాయిస్ టుడే ) బోరబండ సైడ్ 2 కాలనీలోని రంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఐఎం సీనియర్ లీడర్ నర్సింగ్ రావు.. వారు మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది ముస్లిం సహోదరులు నెల మొత్తం ఉపవాసం ఉంటారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు.




## పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన

జూబ్లీహిల్స్ 15 మార్చ్ (వాయిస్ టుడే ): రహమత్ నగర్ డివిజన్.. ఎస్ పి ఆర్ హిల్స్ లోని సమన్వయకర్త ఎం చిన్న మాదిగ ఆధ్వర్యంలో రహమత్ నగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నియామకాలు తక్షణమే నిలిపివేయాలని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు జనవదమాషా ప్రకారం చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్పిఎస్ పక్షన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ రామకృష్ణ మాదిగ ఎం ఎస్ పి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రపల్లి శివకుమార్ మాదిగ సీనియర్ నాయకులు సోమరాజు సీనియర్ నాయకులు పరశురాం మాదిగ మాదిగ వెంగళరావు నగర్ డివిజన్ అధ్యక్షులు భవాని రాజు మాదిగ శ్రీనగర్ కాలనీ డివిజన్ సమన్వయకర్త పురుషోత్తం మాదిగ డివిజన్ నాయకులు యూసుఫ్ గూడా డివిజన్ ఫ్రేమ్ మాదిగ చింటూ మాదిగ బన్నీ మాదిగ భాను ప్రకాష్ మాదిగ త్రిపుల్ పాల్గొన్నారు.

# పటాన్ చెరువు నియోజకవర్గ తెల్లాపూర్‌లో తాజా మాజీ తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు: తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు కలిసి ఈరోజు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రాంతంలో ఇఫ్తార్ విందు అనేది హిందూ ముస్లింల ఐక్యతను ప్రదర్శిస్తూ ఒకరి మతాన్ని ఒకరు గౌరవిస్తారు. సోమిరెడ్డి 20 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసింది. ఎన్నికల్లో 4000 కోట్లు మైనార్టీల సంక్షేమానికి ఇస్తామని చెప్పి గత బడ్జెట్లో 3000 కోట్లు పెట్టారు. అందులో 1000 కోట్లు కూడా ఇప్పటివరకు ఖర్చు చేయలేదు. ఖర్చుపెట్టిన డబ్బులు కూడా కేసీఆర్ పెట్టిన మైనార్టీ గురుకులాల కోసం మాత్రమే ఇచ్చారు. మైనార్టీ యువకుల కోసం మహిళల కోసం ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదు. షాదీ ముబారక్ ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇస్తానన్న తులం బంగారం మాటే లేదు. ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనం పెంచుతామని చెప్పారు కనీసం కెసిఆర్ ఇచ్చిన గౌరవ వేతనాన్ని కూడా ఇవ్వడం లేదు.





## భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

### సి. ఎ. పి. స్. స్ జాతీయ అధ్యక్షులు జెర్రిపోతుల పరశురామ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 15(వాయిస్ టుడే): నేడు జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 26వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి. ఎ.పి.స్. స్ జాతీయ అధ్యక్షులు డా"జెరిపోతుల పరశురామ్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్.బి.ఐ ని సృష్టించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు డా "బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నొట్ల పై ముద్రిచాలని తమ న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని అమలు పర్చాలని డిమాండ్ చేసారు.అదే తరుణంలో గత 15 సంవత్సరాలనుండి జరుగుతున్నా ఈ పోరాటంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఇప్పటికే 19 సార్లు ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించామని ఇక ఉపేక్షించేదిలేదని మార్చ్ 26 న తలపెట్టే వందలాది మంది కళాకారులతో తమ న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చుకునే దిశలో భాగంగా ధూంధాం నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.లిఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న,దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్,భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ)మండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్ని ప్రవీన్, బిఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య,కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్,తొండా వెంకన్న,పండి గణేష్,స్వామి,రమేష్,శ్రీను, బిఆర్ఎస్ నాని,తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో కోటి 15 లక్షలతో నూతన సిసి రోడ్ల మంజూరు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడ మేస్త్రి నగర్(బి)లో 55 లక్షలతో మరియు సుభాష్ చంద్రబోస్ నగర్(బి)లో 60 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు..అనంతరం కాలనీవాసులతో కలిసి వారి మంచినీటి,డ్రైనేజ్,శానిటైజింగ్ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో కొబ్బరికాయలకే పరిమితమైన పనులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకున్నాయి అన్నారు..నియోజకవర్గంలో ఆయా కాలనీలలో ఉన్న మంచినీటి, డ్రైనేజీ,శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరువతో పొదుపుల్లాపూర్ నియోజక వర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,ఆరిఫ్, జాంగిర్ హుస్సేన్,ఆంజనేయులు,నవీన్, బలరాం, యాదగిరి, కొండయ్య, గుండమ్మ,చాంద్ భాయ్,హైదర్, బస్తీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్యం కోసం కాశీరం స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం

కుత్బుల్లాపూర్ మార్చ్ 15(వాయిస్ టుడే): డాక్టర్ సయ్యద్ జాంగీర్ హుస్సేన్ రోడా మేస్త్రి నగర్ లో మన్య శ్రీ కాశీరామ్ 91వ జయంతిని రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ వింగ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ మాట్లాడుతూ భారతదేశం లో బహుజన రాజ్యం స్థాపించిన మహానుభావుడని అన్నారు భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను సమీకరించి ఉత్తరప్రదేశ్లో మాయావతిని ముఖ్యమంత్రి నీ చేసే చరిత్ర కాన్సీ రాము అన్నారు బహుజన రాజ్యం కోసం కాన్సీరామ్ స్ఫూర్తి తీసుకొని పోరాడాలని అన్నారు కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు అభిజే జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై బాలరాజు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్ జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ సంజీవ రెడ్డి బలరాం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రాక్స్ టౌన్ హై స్కూల్‌లో ఇఫ్తార్ విందు

జూబ్లీహిల్స్ 15 మార్చ్ (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్ పరిధిలోని రాక్స్ టౌన్ హై స్కూల్ యాజమాన్యం వారు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు... ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎన్ విజయకుమార్ మరియు హెడ్మాస్టర్ పాఖ్యవతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక వాసులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 16 మార్చి 2025



## ఎస్సీఎస్టీ నిధుల ఖర్చు పై ఎమెల్యే లు అసెంబ్లీ లో చర్చించాలి

### గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్య కిరణ్

సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కొసం కేటాయించిన నిధుల ఖర్చుల పై ఎస్సీ ఎస్టీ శాసన సభ్యులు అసెంబ్లీలో చర్చించాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ అన్నారు.దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన ఎస్సీ, ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధుల పై శ్వేత పత్రం ప్రకటించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గద్దర్ పౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకపొవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు.బడ్జెట్ ను విద్య,వైద్య రంగాలకు చెవేళ్ళ డిక్లరేషన్ ను అమలు చేయాలని కోరారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టి,ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ,ఎసి ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం కింద కేటాయించిన నిధుల ఖర్చు పై శ్వేత పత్రం ప్రకటించాలని కోరారు.

## 33 జిల్లాల్లో మా భూమి రథయాత్ర

**అదిలాబాద్ నుండి మొదలు**
**చివరగా హైదరాబాద్ జింఖాన గ్రౌండ్లో మహాసభ**

### ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్

సికింద్రాబాద్, మార్చి 15 (వాయిస్ టుడే ప్రతినిధి): అగ్రకుల బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి బీసీ ఎస్సీ ఎస్టీ పీడిత ప్రజానీకాన్ని విముక్తి పరిచి రాజ్యం సాధించుకోవడానికి ధ్యేయంగా 33 జిల్లాల్లో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేపడుతున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బర్కత్పురు లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల్ని రాజ్యంలోకి ప్రవేశించకుండా వీరికి అధికారము అందకుండా భూమి సంపద లో భాగస్వామ్యం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ఈ యాత్ర ద్వారా వివరిస్తామన్నారు. బడ్జెట్లో విద్యకు 30 శాతం, వైద్య రంగానికి 30 శాతం, ఉపాధి రంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా కార్యచరణ మొదలు పెట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో ఉన్న 33 జిల్లాలు 612 మండలాలు 12వేల గ్రామాల్లో మూడున్నర కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యం చేసేందుకు అదిలాబాద్ నుండి మొదలుకొని చివరగా హైదరాబాద్ చేరుకొని జింఖానా గ్రౌండ్లో మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.



## రజకుల సమస్యలు అతి త్వరలో పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తా..

### రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని రజకులు వారి వృత్తి భవిష్యత్తు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, రజకుల సమస్యలు అతి త్వరలో పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రజక ఫిషర్ మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ ఆధ్వర్యంలో రజకుల జన శంఖారావం ఆత్మగౌరవ సభ రాజు కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్టు సాయికుమార్ హాజరై మాట్లాడుతూ...విద్యా ఉపాధి రాజకీయ సామాజిక రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, రాజకీయ సామాజిక రంగాల్లో ప్రాతినిత్యం కల్పిస్తామన్నారు. రజకులు అన్ని రంగాల్లో అభ్యున్నతి కోసం అభివృద్ధి చెందుతూ ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ సభలో వ్యవస్థాపక చైర్మన్ సైదులు, చంద్రశేఖర్, రాజశేఖర్, నేరెళ్ల కుమార్, రామస్వామి, మంగ, సంధ్య తో పాటు సంఘాల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



## ఈవీఎం హటావో... దేశ్ కు బచావో...

### బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసు రామ్ నాయక్

సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లను దొంగలించడానికే అధికార పార్టీలు ఈవీఎం మిషన్లను తీసుకొచ్చారనీ, దేశవ్యాప్తంగా ఈవీఎం హఠవో దేశ్ బచావో అనే నినాదంతో ముందుకు వెళ్తామనీ బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసు రామ్ నాయక్ చెప్పారు. కాన్సిరాం జయంతి నీ పురస్కరించుకొని బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన దాసురాం నాయక్ మాట్లాడుతూ.. ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలు విద్యార్థి నిరుద్యోగుల సమస్యల మీద పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్య వైద్యానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహమ్మద్ పైముద్దీన్, ప్రొఫెసర్ ధర్మయ్య, అంజయ్య, వినాయక్,గటియ నాయక్, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్, శంకర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో మాట్లాడి తమకు న్యాయం చేయండి
# ఓట్ల కోసం మిమ్మల్ని మోసం చేశారు

### మధుయాష్కీగౌడ్‌తో బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీ వాసులు



ఎల్బీనగర్, వాయిస్ టుడే: జీవో నె.118 పేరిట పనికిరాని కాగితాన్ని చేతులో పెట్టి బి.యన్.రెడ్డి నగర్ వాసులను మోసం చేశారని, ఇప్పటికీ అదే జీవోను ఇప్పిస్తామంటూ మోసపు మాటలు చెప్పటం విడ్డూరంగా ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్ -3 లోని హెచ్ఎండిఏ పార్క్, బి.యన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద పార్కును సందర్శించారు. మార్నింగ్ వాకర్స్ ను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జీవో నె%శీ%.118 ద్వారా తాము మోసపోయామని, భూ ఆక్రమణదారులలాగా చూపిస్తూ గత ప్రభుత్వం, అప్పటి ప్రజాప్రతినిధులు మాకు కన్వీనియన్స్ డీడ్ ను అందజేశారన్నారు. భవనాల రెగ్యులరైజేషన్ అని చెప్పి, ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేశారని, మా భవనాలకు విలువ లేకుండా పోయిందని, లోన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారసులకు ఆ ఆస్తిని బదలాయింపునకు కూడా వీలు లేకుండా ఉందన్నారు. మాకొద్దు ఈ తప్పుల తడక కన్వీనియన్స్ డీడ్ అని నినదించారు. నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ నుంచి తొలగించేలా ప్రభుత్వంతో మాట్లాడాలని మధుయాష్కీని కాలనీ వాసులు కోరారు. తమ సమస్య పరిష్కరిస్తే మధు యాష్కీ ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ భూ అక్రమణా దారుల్లాగా పేర్కొంటూ అప్పటి సీఎం ఫోటోలు పెట్టి కన్వియన్స్ డీడ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. చట్టపకారం అది ఎక్కడా చెల్లదు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హడావుడిగా జీవో నె%శీ%.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జీ వో ద్వారా మళ్లీ కన్వినియెన్స్ డీడ్ లు ఇప్పిస్తానని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మంత్రి, కలెక్టరుతో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మలాగా మాజీ సీఎం ఫోటో తో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా, మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని, సీఎంను కలిసే కంటే ముందే కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దామని అన్నారు. కొందరు నాయకుల్లాగా పలుమార్లు సీఎంను, మంత్రిని కలిసి కేవలం ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవడం తనకు ఇష్టం ఉండదని, పరిష్కార దిశ గా ఈ విషయంపై కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**పార్కులు రోజు తెరుచుకుని ఉంటాయి..**
**కళ్ళు తెరిచి చూడండి**

బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ -3 కాలనీలో హెచ్ఎండిఏ నిర్మించిన పార్కును, బి.ఎన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద ఉన్న పార్కును మధుయాష్కీ సందర్శించారు. పార్కులను ప్రజలు వినియోగించుకుంటున్న తీరును తెలుసుకున్నారు. తాళాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారా ? అని అడగగా, అలా ఏమీ లేదని, రోజూ పార్కుల్లో వాకింగ్ చేసుకుంటున్నట్లు వివరించారు. పార్కులను తెరవడం లేదంటూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండించారు. ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకుంటే ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడడం విడ్డూరం అని మధుయాష్కీ పేర్కొన్నారు. వాటిని అధికారికంగా ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సూచన మేరకు మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవం చేసినా, కొంత ఆలస్యమైనా, ప్రజల వినియోగానికి ఎక్కడ ఇబ్బందులు లేవని, పార్కుల్లో స్వేచ్ఛగా ప్రజలు రోజూ వినియోగించుకున్నారన్నారు. పార్కుల్లో ప్రజలు వాకింగ్ చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కళ్ళు తెరిచి చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుట%శీ% సదాశివుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, ఆయా డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నేత గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్ పటేల్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేవీయన్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, స్వర్ణ మాధవి, వింజమూరి శ్రావణ్ రెడ్డి, కోటగిరి శ్రీనివాస్ , గుర్రం చంద్రశేఖర్ గారు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, ధనరాజ్, ప్రదీప్ రెడ్డి గారు, దామోదర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యూపాల్వంచ శ్రీసీతారామాంజనేయ స్వామి వారి పురాతన ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్వీ రామానుజాచార్యులు, సభ్యులు సముద్రాల వెంకటేశ్వరరావు,భాడిశ శంకరరావు, సముద్రాల శ్రీనివాసరావు,వనపర్తి సాయి జగదీష్ తదితరులు కలిసి వచ్చే నెల 5 నుంచి 7వతేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు.శ్రీరామనవమి సందర్భంగా న్యూపాల్వంచ బొల్లోరిగూడెం హైస్కూల్ వెనుక నెలకొన్న పురాతన శ్రీరామాలయంలో ఏప్రిల్ 5వతేదీ నుంచి 7వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా 6వతేదీన ఉదయం స్వామి వారి కళ్యాణం జరుగుతుందని,ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవి చంద్రను శనివారం మధ్యాహ్నం కలిసి శాలువాతో సత్కరించి శుభపత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.





## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కు ఎస్ఎస్ఎఫ్ వినతి పత్రం

సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రం లో గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్లు రాక పేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది విద్యార్థులు అర్థాంతరంగా తమ చదువులను సైతం ఆపేసే పరిస్థితులు నెలకొన్నాయని వీలైనంత త్వరగా పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం ని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ప్రదర్శిస్తామని తెలియజేశారు. విద్యామండలి వైస్ చైర్మన్ పురుషోత్తం సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్, రాష్ట్ర కమిటీ నాయకులు విష్ణు, ప్రసాద్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ ఉద్యోగులను ఘనంగా సన్మానించిన స్థానికులు



సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): దీర్ఘకాలిక నీటి సమస్యను పరిష్కరించి నందుకు వాటర్ వర్క్స్ ఉద్యోగులను స్థానిక ప్రజలు ఘనంగా సన్మానించారు.షాబాజ్‌గూడ స్ట్రీట్ నంబర్ 10 ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నీటి సరఫరా ఎలివేటెడ్ ఏరియాను వాటర్ వర్క్స్ ఉద్యోగులు పరిష్కరించారు.ఇందుగాను స్థానిక ప్రజల నుండి అభినందనలు వెల్లు వేత్తాయి. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ మహిళా మేనేజర్ కుమారి ప్రియాంక, మరో మేనేజర్ నవ్యను స్థానికులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంలో జీఎం వినోద్ తమ విధుల్ని బాధ్యతగా నిర్వర్తించి ప్రజల్లో గుర్తింపు పొందినందుకుగాను మహిళా ఉద్యోగుల్ని అభినందించారు.

# బజెపి ఎంపీ డీకే అరుణ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపొద్దు....**

**కలిపితే తిరుగుబాటు తప్పదు.....**

**తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు......**



సికింద్రాబాద్, మార్చి 15 (వాయిస్ టుడే ప్రతినిధి): పార్లమెంటులో బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడిన మాట రెండు తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలను ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ఎస్టీ జాబితాలో కలపాలన్న తీరు ను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఎంపీ డీకె అరుణ ఆదివాసి ఎరుకలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం ఎంపీ డీకే అరుణకు తెలియదా అని ప్రశ్నించారు. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగబద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పారు. నాగరిక సమాజానికి దూరంగా ప్రత్యేకంగా జీవిస్తూ ప్రత్యేక భాష ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాలు ఆర్థిక వెనుకబాటు కలిగి ఉండాలని సూచించారు. ఇవేవీ వాల్మీకి బోయల కు లేవన్నారు. ఇప్పటికే గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో వాల్మీకి బోయల ను ఎస్టీ జాబితాలో కలపాలనే బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తెగల ప్రజలు సంఘాలు మేధావులు విద్యార్థులు ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబూరావు ద్వారా గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీక బోయల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో కలపాలని బిజెపి డిమాండ్ చేయడం దుర్మార్గమన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపొద్దని, కలిపితే మాత్రం తిరుగుబాటు తప్పదని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకి ని రాజు హెచ్చరించారు. ఈ సమావేశంలో సాబన్న, మొగిలయ్య, సుధాకర్, రామకృష్ణ, వసంత్ తదితరులు పాల్గొన్నారు.




# గూడెం ఇంట కళ్యాణ వైభోగం..

**అంగరంగ వైభవంగా గూడెం సంతోష్ రెడ్డి వివాహ వేడుకలు**

**పెద్ద ఎత్తున హాజరైన రాజకీయ నేతలు, సన్నిహితులు..**

**వధూవరులకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం...**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు: గూడెం ఇంట కళ్యాణ వైభోగం సంబురంగా సాగింది. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ప్రథమ కుమారుడు సంతోష్ రెడ్డి - సంగీత ల వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ హాల్లో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ నుంచి హాజరైన వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. ఈ వివాహానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్య రాజకీయ నాయకులతోతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, అధికారులు, పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు హాజరై గూడెం ఆతిథ్యాన్ని స్వీకరించి వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వివాహనికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల దంపతులు, మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, సురేష్ షెట్కార్, టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, బండారు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాణిక్ రావు, అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గే మల్లేశం, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, క్రాంతి కిరణ్ లతో పాటు అరబిందో ఎండి నిత్యానంద రెడ్డి, హెట్టిరో ఎండి సుధాకర్ రెడ్డి, కాంటినెంటల్ చైర్మన్ గురు రెడ్డి బ్రదర్స్, ఐజి సత్యనారాయణ, సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డి లతో పాటు పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రేయసికి మరొకరితో పెళ్లయిందని యువకుడి బలవన్మరణం

పోచారం (ఘట్‌కేసర్): వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారు.. పెళ్లి చేసుకోవాలనుకున్నారు.. పెద్దలు నిరాకరించారు.. ఆమెకు మరొకరితో పెళ్లి చేశారు. దీంతో ఆమెను మరచిపోలేక అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన పోచారం ఐటీ కారిడార్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ బి.రాజువర్మ వివరాల ప్రకారం.. అన్నోజిగూడ రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన బండారి లక్ష్మీకుమారి కుమారుడు సాయిప్రసాద్ (24) పెయింటింగ్ పని చేస్తున్నాడు. అతడు ఓ యువతిని ప్రేమించాడు. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా.. ఆమె కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. ఆమెకు మరొకరితో పెళ్లి చేశారు. నాటినుంచి మద్యానికి అలవాటు పడ్డాడు. శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి తల్లితో గొడవ పడ్డాడు. గదిలోకి వెళ్లి చీరతో ఉరివేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని ధ్రువీకరించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి ఘటన

### పోలీసుల అదుపులో ఇద్దరు పూజారులు!

సైదాబాద్: సైదాబాద్ ఠాణా పరిధిలోని భూలక్ష్మీ మాత ఆలయంలో అకౌంటెంట్‌పై జరిగిన యాసిడ్ దాడి ఘటనలో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భూలక్ష్మీ మాత ఆలయంలో పనిచేస్తున్న పూజారి సూత్రధారి కాగా, అతని మిత్రుడైన మరో పూజారి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సమాచారం. ఘటన జరిగాక పోలీసులు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆలయ సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులకు ఆలయ పూజారిపై అనుమానాలు రేకెత్తాయి. అకౌంటెంట్ నర్సింగరావు అలియాస్ గోపి (65)పై గుర్తుతెలియని వ్యక్తి యాసిడ్ పోస్తున్న సమయంలో ఆలయ పూజారి ప్రేక్షకపాత్ర వహించటంతో.. అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తన స్నేహితుడి అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. పూర్తి వివరాలు ఆదివారం వెల్లడించే అవకాశం ఉంది.

## కోకాపేటలో అగ్నిప్రమాదం.. ఐటీ ఉద్యోగులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్: జీఏఆర్ భవనంలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ఐటీ ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. స్పందించిన సహోద్యోగులు గాయపడిన వారిని వెంటనే సమీపంలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## హోటల్‌లో భారీ పేలుడు.. ఆరుగురికి గాయాలు



హైదరాబాద్, నార్సింగి: నగర శివారు కోకాపేటలోని ఓ హోటల్‌లో శనివారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. హోటల్ వంటగదిలో సంభవించిన పేలుడుతో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరికి 50 శాతం గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని గచ్చిబౌలిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వేవ్ బ్లాస్ట్ తరహాలో మంటలు క్షణాల్లో వచ్చి పోయాయని గుర్తించారు. గ్యాస్ లీకేజీ లేదా ఎలక్ట్రికల్ స్పార్క్ వల్ల పేలుడు జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. కోకాపేటలో జీఏఆర్ టవర్-2 గ్రౌండ్ ఫ్లోర్‌లో హైదరాబాద్ యాన్సియెంట్ రెస్టారెంట్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. హోటల్‌కు లోపల చిన్నపాటి మెరుగులు దిద్దడంతో పాటు వంటగదిలో గ్యాస్‌పైప్‌లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. హోటల్ యజమాని రాకేశ్ సహా మరో ఐదుగురు అక్కడే ఉన్నారు. ఈ పనులు చేస్తుండగా సాయంత్రం 5.30 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. బ్లాస్ట్ వేవ్(క్షణాల్లో మంటలు వెలువడి.. అంతే వేగంగా తగ్గిపోవడం) ఏర్పడి యజమాని రాకేశ్ (22), పనుల్లో పాల్గొన్న శివ దుర్గ (24), రిజ్వాన్ (18), అన్వర్ మాలిక్ (31), ఫారూక్ మాలిక్ (22), కె.రాజు (30) గాయపడ్డారు. భారీ పేలుడు ధాటికి చుట్టూ అద్దాలన్నీ ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న నార్సింగి ఏసీపీ రమణాగౌడ్ హుటాహుటిన హోటల్ దగ్గరికి చేరుకున్నారు. క్షత్రగాతుల్ని గచ్చిబౌలి కాంటినెంటల్ ఆసుపత్రికి పంపించారు. శివదుర్గకు 50 శాతం, మిగిలిన వారికి స్వల్పంగా కాలిన గాయాలయ్యాయి. హోటల్‌లో భారీ పేలుడు అగ్నిప్రమాదమని తొలుత భావించినా పరిసరాల్లో అలాంటి ఆనవాళ్లేం కనిపించలేదని నార్సింగి ఏసీపీ రమణాగౌడ్ తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు జరిగి మంటలు వచ్చి ఆరిపోయాయని, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సంతోష్ రెడ్డి-సంగీతలను ఆశీర్వదించారు.పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి-కల్పన దంపతుల పెద్ద కుమారుడు సంతోష్ రెడ్డి పెళ్లి మైనేని రవికుమార్-వాణి దంపతుల పెద్ద కూతురు సంగీతతో హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులు సంతోష్ రెడ్డి-సంగీతలను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మోస్ట్ వాంటెడ్ సీరియల్ మోసగాడు అరెస్టు

**అనేక బెయిలబుల్ వారెంట్లు పెండింగ్**

**ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ స్కామ్‌ల పట్ల జాగ్రత్త వహించండి**



జూబ్లీ హిల్స్ పోలీసులు సంచలనాత్మక మోసగాడు జోగడ వంశీ కృష్ణ ఏ హర్ష చెరుకూరి (33) ను విజయమరియు ఆర్థిక మోసానికి సంబంధించిన అనేక కేసుల్లో పాల్గొన్నాడు. నిందితుడు వివాహ వెబ్‌సైట్‌లు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అమాయక వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నాడు.

జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిలీ గుర్తింపులు: నిందితుడు హర్ష చెరుకూరి వంటి పేర్లను ఉపయోగించి విశ్వసనీయతను స్థాపించడానికి తెలియని వ్యక్తుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా షాది.కామ్, ఇన్‌స్టాగ్రామ్ మరియు ఫేస్‌బుక్‌లలో మోసపూరిత ప్రొఫైల్‌లను సృష్టించాడు. మ్యాట్రిమోనియల్ %ఒ% సోషల్ మీడియా స్కామ్‌లు: అతను ధనవంతుడైన వ్యాపారవేత్తగా, ఐటీ ప్రొఫెషనల్‌గా లేదా వివాహం కోసం చూస్తున్న ఒక ఎన్నారైగా నటిస్తూ, వివాహానికి తప్పుడు వాగ్దానాలతో మహిళలను సంప్రదిస్తాడు.ఆర్థిక అవకతవకలు: విశ్వాసం పొందిన తర్వాత, అతను బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు మరియు వ్యాపార నష్టాలు వంటి అత్యవసర పరిస్థితులను కల్పించాడు, బాధితులను మోసగించి పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేశాడు.బ్లాక్‌మెయిల్ %ఒ% దోపిడీ: బాధితులు తమ డబ్బును తిరిగి డిమాండ్ చేసిన తర్వాత, నిందితుడు నోటి ద్వారా దుర్భాషలాడడం, బ్లాక్‌మెయిల్ చేయడం మరియు బెదిరింపులకు పాల్పడ్డాడు, వ్యక్తిగత ఛాయాచిత్రాలను కలిగి ఉన్నానని పేర్కొన్నాడు, వాటిని తారుమారు చేసి ఆన్‌లైన్‌లో ప్రసారం చేస్తానని బెదిరించాడు.

5. మనీలాండరింగ్: మోసపోయిన డబ్బును బహుళ బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ చెల్లింపు యాప్‌ల ద్వారా బదిలీ చేసి ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు జూదంలో ఉపయోగించాడు. అతను గతంలో అనేక మోసం మరియు సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టు చేయబడ్డాడు మరియు బెయిల్ పొందిన తర్వాత, వివిధ మారుపేర్లతో తన మోసపూరిత కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాడు.నిందితుడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, విజయవాడ, ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలలో 20 కి పైగా కేసులతో సంబంధం కలిగి ఉన్నాడు.

## విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం బీబీనగర్ మండలంలోని జమీలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ ఎల్ ఎన్(ఎఫ్ ఎల్ ఎన్) ప్రోగ్రామును ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు , సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పలు సలహాలు ఇస్తూ నేర్పించడం జరిగింది. తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లో చాలా చురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.



# హక్కులను అణచివేస్తున్న ఓయూ విసి తక్షణమే సర్కులర్‌ని వెనక్కి తీసుకోవాలి

**అభివృద్ధికై సర్కులర్లు జారీ చేయండి**

**ఏబీవీపీ నాయకులు**

సికింద్రాబాద్, మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ వద్ద ధర్నాలు నిర్వహించ వద్దని కేసులు మోప బడతాయని సర్కులర్ ను జారీ చేసిన ఓయూ విసి వెంటనే సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. చరిత్రలో ఉద్యమాలకు ఊపిరి పోసిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని, వందేమాతరం ఉద్యమం నుండి మొదలై తెలంగాణ మలి దశ ఉద్యమం వరకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన గడ్డ ఎన్నో ఉద్యమాలకు ఆయువు పట్టు ఉస్మానియా యూనివర్సిటీ అని పోరాటాలు కొత్తేం కాదని అన్ని పోరాటాలు ఇక్కడి నుంచి మొదలయ్యాయని వీసి కుమార్ తెలుసుకోవాలన్నారు. పేద విద్యార్థుల గుండె చప్పుడు, చదువుల తల్లి, రాష్ట్రానికి ఉద్యమ స్ఫూర్తిని నేర్పిన గడ్డ ఉస్మానియా అని అలాంటి ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు నిర్వహించ



వద్దు, నినాదాలు చేయవద్దు, గొంతు ఎత్త వద్దు, విద్యార్థులు ధర్నాలు చేస్తే అక్రమ కేసులు పెడుతాం అని సర్కిలర్ ని విడుదల చేసి విసి కుమార్ ప్రజాపాలన పేరుతో ప్రగల్భాలు పలుకుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము చేత నియమించబడ్డ విసి కుమార్, కఠినమైన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థుల హక్కులను కాలరాస్తూ సర్క్యులర్ విడుదల చేయడం సిగ్గు చేటనీ వెంటనే ఓయూ వీసీ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు అలివేలు రాజు, పృథ్వీతేజ లు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి గూర్చి కృషి చేస్తూ యూనివర్సిటీలో బోధన సిబ్బందిని నియమించే విధంగా, పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్ విడుదల చేసే విధంగా, యూనివర్సిటీలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, హాస్టల్ వసతి కల్పించే విధంగా యూనివర్సిటీకి రావల్సిన నిధులు ప్రభుత్వం నుండి తేవడానికి కృషి చేయాలాన్నారు. అంతేగాని విద్యార్థుల హక్కులను అణచి వేయడానికి కృషి చేయవద్దనీ వీసి బాధ్యత శాశ్వతం కాదు విద్యార్థులే సంక్షేమమే శాశ్వతం అని గుర్తు పెట్టుకొని వీసి తన కాల పరమితి లో యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ సర్క్యులర్లు విడుదల చేయాలే గాని విద్యార్థుల గొంతును అణచి వేసే విధంగా ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. వెంటనే సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇనుప క్షణంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు తీసుకురావాల్సి వస్తుందని హెచ్చరించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 16 మార్చి 2025

## హుజురాబాద్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్



హుజురాబాద్ మార్చ్ 15 (వాయిస్ టుడే): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ జి తిరుమల్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డి 4 కాల్వ ద్వారా నీటి విడుదల

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 15: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రైతులకు నీళ్లు అందించేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డి ఫోర్ నుండి నీటిని విడుదల చే ం ు ు ం చా ం ు మల్కాపూర్, తడగొండ, అనంతపల్లి, కోరేం గ్రామాల రైతులు పంట చివరి దశకు నీళ్ళుకవాలని కోరగా వెంటనే స్పందించి, డి 4 కాల్వ ద్వారా కొండాపూర్ మైసమ్మ చెరువుద్వారా ద్వారా నీటిని విడుదల చెపించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి నియోజకవర్గంలో "ఒక గుంట కూడా ఎండి పోనియ్యా"అని మాట ఇచ్చి నెరవేర్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అని అన్నారు నీటి విడుదలతో రైతులు హర్ష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు చేతు మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి మార్చి 15: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాల లో శనివారం రోజున విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం తల్లిదండ్రులు చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ లింగవ్వ తో పాటు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## ఘనంగా బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి వేడుకలు

**బహుజనులకు రాజ్యధికారాన్ని అందించడమే కాన్షిరాంకి మనమిచ్చే ఘన నివాళి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 15: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు బహుజన రాజ్యాధికార ప్రధాత మాన్యశ్రీ కాన్షిరాం జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ బోయినిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగగా దీనికి ముఖ్య అతితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి హాజరయ్యారు. కాన్షిరాం జయంతి సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్బంగా మాంకాళి తిరుపతి మాట్లాడుతూ: దేశంలో ఉన్న బహుజన వర్గాలకు రాజ్యాధికార రుచిని చూపించి, దేశంలోనే పెద్ద రాష్ట్రం అయినా ఉత్తరప్రదేశ్ కి నాలుగు సార్లు మాయవతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత మాన్యవర్ కాన్షిరాం దేనని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీని అధికారం లోకి తీసుకురావడమే మనం ఆయనకు ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు అలవాల అజయ్, చంద్రగిరి భాస్కర్, పెగ్గెర్ల మహేందర్, కన్నం రాజు, పెగ్గెర్ల రాజశేఖర్, బొడ్డు రాజలింగం, చంద్రశేఖర్, రవి, నందయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరుప్రాంత సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష పోరాటం

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల తీర్మానం



తొర్రూరు, మార్చి 15 వాయిస్ టుడే : డివిజన్ కేంద్రమైన తొర్రూరు ప్రాంత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ, సీపీఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో నేడు తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముంజంపల్లి వీరన్న, ఎండీ యాకుబ్, బందు మహేందర్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ తొర్రూరులో 100 పడకల హాస్పిటల్ మంజూరై సంవత్సరం గడిచిన నేటికీ ఎక్కడ దాని నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని వారు కోరారు. తొరూర్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు అసంపూర్తిగా అడ్డదిడ్డంగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరు నుండి ఇతర ప్రాంతాలకు తరలించిన ఆర్ అండ్ బి, నీటిపారుదల,సబ్ ట్రెజరీ ఆఫీస్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫైర్ స్టేషన్ తొర్రూర్ లో పునః ప్రారంభించాలని అన్నారు. తొర్రూరు పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ మంజూరు ఇవ్వాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్ని సమస్యల పరిష్కారం కొరకు పార్టీలకు సంఘాలకు అతీతంగా తొరూరు ప్రాంత ప్రజా సమస్యల కోరిక వేదికకు మద్దతుగా ఉండి సమస్యలు పోరాటానికి సిద్ధమని రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చిన వక్తలు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు తమర విశ్వేశ్వరరావు కొత్తపల్లి రవి, బొల్లం అశోక్ ఊడుగుల లింగయ్య, ఆలకుంట్ల సాయిలు, పిఎసిఎస్ మండల చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బందు నారాయణ సోమిరెడ్డి కోటయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు వెల్తూరి నాగేష్ బీఎస్పీ నాయకులు ఎడ్ల శ్రీను, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బిందు శ్రీను, బార్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ రాజు, యుటిఎఫ్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మండల అధ్యక్షులు నాగమల్లయ్య, ప్రముఖ వ్యాపారవేత్త రేపూరి వెంకన్న, నల్లపు సతీష్, మర్కా సాంబయ్య, కిరణ్, బిక్షపతి,నాగన్న, సదకర్,ప్రదీప్,కుర్ర శ్రీను,బసనబాయిన మహేష్,విక్రమ్, లక్ష్మణ్ , వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.



## వరి పంట పొలాలు పరిశీలన

**రైతులకు తగు సూచనలు చేసిన**

**మండల వ్యవసాయ అధికారిని ప్రణీత**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 15: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామములోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని ప్రణీత పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ: యాసంగి వరిలో అగ్గి తెగులు, ఆకుపై గోధుమ రంగు తెగులును గమనించమన్నారు. అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలని, తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి.లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలి. ఒకవేళ అగ్గి తెగులు ఉదృతి ఎక్కువగా ఉన్నచో టేబుకోనజోల్ం ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాముల లేదా పికాక్సీ స్ట్రోబిన్ం ట్రై సైక్లోజల్ 400 మి.లీ. మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్ 200 మి.లీ.మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో కోరేం ఏ.ఈ.ఓ లక్ష్మన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కులం కన్నా గుణం గొప్పది

### మతం కన్నా మానవత్వం గొప్పది అంటున్నాడు ఓదెల నరేష్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 15: గర్షకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు %వీఎ%3 ఛానల్ న్యూస్ యాంకర్ అల్లాడి రాధికను ఆహ్వానించిన వికలాంగుడు ఓదెల నరేష్లి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ %ఎఎ%3 ఛానల్ రాధికక్కపై ప్రేమాభిమానంతో గర్శకుర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా రావాలని చెప్పడం తో నాపై అభిమానంతో ఈరోజు కోరిన కోరికలు తీర్చే స్వయంభు వెంకటేశ్వర స్వామి వారిని అల్లాడి రాధిక దర్శించి ప్రత్యేక పూజలు చేశారు వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు బ్రహ్మోత్సవాలకు రావడం వల్ల తనకు చాలా సంతోషంగా ఉందని అంటున్నారు. తదనంతరం శ్రీ స్వామి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించిన ఓదెల నరేష్ .సంవత్సరం కూడా వెంకటేశ్వర స్వామి వారిని రాధిక దర్శించుకున్నారు. ఆ వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తప్పకుండా నెరవేరాలని ప్రతి సంవత్సరం మా గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నరేష్ తెలిపారు.

## గిర్ని బావి వద్ద కాల్పులు జరగలేదు

**రెచ్చగొట్టె పోస్టులు,వార్తలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 15: గీసుకొండ కొమ్మాల జాతర సందర్బంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగింది. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదు. కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని ఒక ప్రకటన లో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.




## క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ప్రపంచ స్థాయిలో రాష్ట్రం క్రీడా రంగంలో గుర్తింపు పొందాలి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని.. గతంలో లేనంతగా క్రీడా రంగానికి 350 కోట్ల నిధులు కేటాయించారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 10వ సీనియర్ ఇంటర్ షిప్ జిల్లా స్థాయి టెన్నికాయిట్ చాంపియన్ షిప్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ టెన్నికాయిట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఒడిశా రాష్ట్రంలో జరగబోయే ఫైనల్ పోటీలలో రాష్ట్రానికి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో గుర్తింపు పొందాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయానా ఫుట్ బాల్ క్రీడాకారుడని ఎమ్మెల్యే తెలియజేశారు. టెన్నికాయిట్ క్రీడల నిర్వహణ వేదికను హనుమకొండలో నిర్వహించడం పట్ల ప్రత్యేకంగా నిర్వహకులను అభినందించారు. అనంతరం స్థానిక జిమ్నమస్టిక్ స్టేడియంలో జిమ్నాస్టిక్ ఇంటర్నేషనల్ జడ్జి గా ఎంపికైన కె.భరద్వాజ్ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, రాష్ట్ర టెన్నికాయిట్ కార్యదర్శి వెంకటేష్, సద్గురు, టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్, కార్యదర్శి గోకారపు శ్యామ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి అల్వాల రాజ్ కుమార్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వికసత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం, మార్చ్ 15 ( వాయిస్ టుడే): వికసిత్ భారత్ 2047లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన యూత్ పార్లమెంట్ పోస్టర్ ను ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం నాడు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వన్ ఎలక్షన్ -వన్ నేషన్ అనే అంశంపై మై భారత్పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఒక నిముషం వీడియో అప్ లోడ్ చేయాలని తెలిపారు.ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకుని ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటాలని సూచించారు.దేశభక్తి, రాజ్యాంగ విలువల పట్ల యువత ద్రుష్టి కేంద్రీకరించాలన్నారు.జాతీయ స్థాయిలో అంశం, ఆన్లైన్ ద్వారా వికసిత్ భారత్ అంటే ఏమిటి? అంశం పై ఒక నిముషం వీడియో అప్ లోడ్ చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, అధ్యాపకులు డా.సుజిత్ రెడ్డి,డా.కార్తీక్,డా.ఎం.పిచ్చయ్య పాల్గొన్నారు.

# కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

## చైతన్య కళాసమాఖ్య అధ్యక్షులు ఉమ



తొర్రూరు, మార్చి 15 వాయిస్ టుడే : చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి ఐదు రోజుల పాటు నిర్వహించిన13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఫలితాలను శుక్రవారం రాత్రి జరిగిన ముగింపు సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశం లో సమాఖ్య అధ్యక్షులు మన్నూరు ఉమా మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వివిధ సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్య కలిగించామని నాటిక పోటీలను దాతల సహకారంతో కళా పోషకుల ప్రోత్సాహంతో నిర్వహించడం జరుగుతుందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. న్యాయనిర్ణేతలు శశిమోహన్ అమరేంద్ర లు పోటీల ఫలితాలను ప్రకటించారు. ఉత్తమ ప్రదర్శనగా అభినయ్ ఆర్ట్స్ గుంటూరు వారి ప్రదర్శించిన ఇంద్రప్రస్థం నాటిక గెలుపొందింది ద్వితీయ ప్రదర్శనగా గోదాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన మూల్యం నాటిక ద్వితీయ స్థానంలో నిలిచింది.ఇదే ప్రకారంగా ఉత్తమ దర్శకుడు చైతన్య కళాభారతి కరీంనగర్ ప్రదర్శించిన ఖరీదైన జైలు దర్శకుడు మంచాల రమేష్, ఉత్తమ రచయిత ఇంద్రప్రస్తం నాటిక రచయిత స్నిగ్ధ ఉత్తమ నటుడు ఆనంద్ పాత్రధారి వెంకట్, ఉత్తమ నటి మూల్యం నాటికలు జయతి పాత్రధారి జ్యోతి రాగ్ భీశెట్టి, ఉత్తమ ప్రతి నాయకుడు జనరల్ బోగీలు నాటికలో సీఐ పాత్రధారి గోపరాజు విజయ్ ఉత్తమ హాస్యనటి మా ఇంట్లో మహాభారతం నాటికలు అన్నపూర్ణ పాత్రధారి జ్యోతి రాణి, ఉత్తమ క్యారెక్టర్ నటి జనరల్ బోగీలు సురభి ప్రభావతి, ఉత్తమ క్యారెక్టర్ నటుడు ఇంద్ర ప్రస్తుతం నాటికలో సర్వేశ్వరరావు పాత్రధారి ఎన్ రవీందర్ రెడ్డి ఉత్తమ సహాయ నటి కిడ్నాప్ నాటికలు వసుంధర పాత్రధారి అమృత వర్షిణి ఉత్తమ సహాయం భాగి శివ శంకర శాస్త్రి ఉత్తమ బాల నటుడు నాటికలు ఉదయ్ పాత్రధారి చిరంజీవి లోకేష్, ఉత్తమ రంగాలంకరణ ఇంద్రప్రస్థం ఫణి భీమ్ ఉత్తమ అహర్యం మా ఇంట్లో మహాభారతం ఉత్తమ సంగీతం ఇంద్రప్రస్థ లీలామోహన్, జ్యూరీ అవార్డులు స్వేచ్ఛ నాటికలో సురభి లలిత,ఖరీదైన జైలు నాటికలో శోభారాణి కి శాలువాలు అందజేశారు. ఈ యొక్క బహుమతులను సభ్యులకు అందజేశారు. ఇక నాటిక పోటీలకు బహుమతి ప్రదాతలుగా నగదు, ఇతర ప్రోత్సకాలను అందించిన ప్రతి ఒక్కరికి అధ్యక్ష కార్యదర్శులు మన్నూరు ఉమా, సుంకర నేని పినాకపాణి, తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిధులు, సర్వి వెంకన్న పనస మధు, మంగళంపల్లి శ్రీనివాస్, ఉదయశ్రీ కళానికేతన్ కళాకారులు,సమాఖ్య కోశాధికారి గడల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, ఎల్ వెంకట్ రెడ్డి గాండ్ల వెంకన్న, రవి ఎం రమేష్, గట్టు నవీన్, జనార్దన్ రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రేక్షక అవార్డుకు దంతాలపల్లి డీఆర్ డీప ఏపీఎం సంగ ఉపేందర్ ఎంపికయ్యారు.



## బడ్జెట్ 20 వేల కోట్లు కేటాయించాలి

### డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ఖమ్మం ,మార్చి 15. ( వాయిస్ టుడే ): మార్చి 19 న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు 20 వేల కోట్లు కేటాయించాలనీ, విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,బడ్జెట్ లో యువజన రంగాన్ని విస్మరిస్తే సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం అన్ని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట. రమేష్,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు విద్యావేత్త ఐవి రమణారావు,జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్‌లు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ లో విద్య, యువజన రంగాలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి,యువజన ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత,విద్యార్దులను గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందుతుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని,నిరుద్యోగ భృతి రూ,4000 ఇస్తామని యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి ఆచరణలో విఫలం చెందిందని వారు దుయ్యబట్టారు.ఇప్పటివరకు గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వం హయంలో ఇచ్చిన నోటిఫికేషన్లు కలిపి ఇప్పటివరకు కేవలం సుమారు 55 వేల ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని,నిరుద్యోగ భృతి యూత్ డిక్లరేషన్ అమలుకు నిధులు కేటాచకుండ తాత్సారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది నిరుద్యోగ యువత ఉంటే రాజీవ్ యువ వికాస్ స్కీమ్ కి కేవలం 5 లక్షల మందికి మూడు లక్షలు సహాయం చేయడం సరైంది కాదని,లబ్దిదారుల సంఖ్యను ఇంకా పెంచాలని వారు డిమాండ్ చేశారు.మార్చి 19న రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ కేటాయింపుకు,నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు 20 వేల కోట్లు కేటాయించాలనీ,విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,విద్య,వైద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లేనిపక్షంలో భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం విద్యార్థి,యువజన ప్రజా సంఘాల నాయకులు డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్, యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, ఏ.ఐ.వై.యఫ్, ఏ.ఐ.యస్.యఫ్ జిల్లా కార్యదర్సులు నల్లభాల.రామకృష్ణ, ఇటికాల. రామకృష్ణ, పి.వై.యల్ జిల్లా నాయకులు రవీందర్, పి.డి.యస్.యు జిల్లా కార్యదర్శులు మస్తాన్,వెంకటేష్,జర్జిరెడ్డి పి.డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు మందా.సురేష్, యన్.యస్.యు.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉదయ్, ఆశిఫ్ లు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడటం జరిగింది.

## మాదిగలను మోసం చేసిన నంబర్ వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

### మాదిగల వలన గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు పడుతుంది



ముదిగొండ మండలం మార్చి 15 వాయిస్ టుడే : శనివారం ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట 5 వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు ఎంఎస్పీ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ఇంచార్జి నూకల నాగేశ్వరావు మాదిగ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేస్తున్నము లేనిపక్షంలో మాదిగల ఆగ్రహనికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి లంజపల్లి భద్రం మాదిగ, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి కట్టకూరు సురేష్ మాదిగ, పాతకోటి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో పుట్టిన వాళ్లంతా భారతీ తీయులే

## బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్



ఖమ్మం, మార్చి 15 .( వాయిస్ టుడే): ప్రపంచ మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్( స ) ఉల్లేఖనం ప్రకారం ముస్లింలు ఏ ప్రదేశంలో పుడితే అదే వారి మాతృ భూమి కాబట్టి ఆ మాతృ భూమి ని ప్రేమించడం ముస్లింల కర్తవ్యం , కాబట్టి భారతదేశంలో పుట్టిన ముస్లిం మైనార్టీ లందరూ భారతీయులేనని ప్రసిద్ధ ప్రవచన కారుడు పీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఐ ఎం ఏ హాలులో డాక్టర్స్ అసోసియేషన్ ఫర్ ది రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్( డేర్ ) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు తోపాటు సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్రదర్ సిరాజుల్ రెహమాన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని , అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం పేరుగాంచిన విషయం అందరికీ విధితం కాగా మన భారత ఉపఖండం ప్రపంచంలోనే పవిత్రమైన , అత్యంత పుణ్యమైన ప్రదేశం భారతదేశం , ఎందుకంటే మానవాళి పరంపరకు ఆధ్యుడు ఆదాం ఈ ఉప ఖండంలో లో గల శ్రీలంకలో జన్మించాడని తెలిపారు. హిందువులు, ముస్లింలు మాత్రమే కాకుండా క్రిస్టియన్లు , సిక్కులు ,బౌద్దులు , జైనులు కూడా భారతీయులైనని స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నమాజులు జాకాతులు రోజా లతో పాటూ ఏకేశ్వర సిద్ధాంతాన్ని చాటి చెప్తున్నా వైనాన్ని వివరిస్తూ ఇహపర సాఫల్యాన్ని మనిషి తన మంచి చెడులతో సము పార్జించు కుంటాడని పేర్కొన్నారు. ఒక భూమి ఒక సూర్యుడు ఉన్నట్లే ఒక దేవుడు మాత్రమే ఉన్నాడని , ఆ దేవుడే సృష్టికర్తని, అతడినే మనం ప్రార్థించాలని, వేడుకోవాలని చెప్పారు. హిందూ సోదరులకు హోలీ శుభాకాంక్షలు ప్రకటించారు. డాక్టర్ అసోసియేషన్ ఫర్ రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్ ( డేర్ ) రాష్ట్ర కార్యదర్శి నోమాన్ రిజ్వి మాట్లాడుతూ ఇస్లాం వ్యవస్థ మొత్తం ఐదు ప్రధాన పునాదులపై నిర్మించబడిందని , అందులో నమాజులు, రోజాలు, జకాతులు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో పవిత్రంగా ఉంటూ ఉపవాసాలు పాటించాలని కోరారు.తాగుడికి ,జూదానికి ఇతర అనైతిక పనులకు దూరంగా ఉండాలని లక్ష్యంగా ఉపవాసాలు కేవలం రంజాన్ మాసం వరకే పరిమితం కాకుండా దీని నుండి స్ఫూర్తి పొంది భవిష్య జీవితం కూడా ఇదే విధమైన ఆచరణతో ఉండాలని ఇందులో లక్ష్యాన్ని గ్రహించాలని సూచించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణ , కార్యదర్శి డాక్టర్ జగదీష్ లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం , ఉపవాసాలు , ఇఫ్తార్ పార్టీలు ఐక్యమత్యం ఐక్యమత్యానికి నిదర్శంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ,డాక్టర్ జి వెంకటేశ్వర్లు ( జివి ) డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ జంగాల సునీల్, డాక్టర్ కిరణ్, డాక్టర్ కుప్పు ధన మూర్తి, డాక్టర్ సురేందర్, డాక్టర్ సురేష్, డాక్టర్ తేజ ,డాక్టర్ బాబు రత్నాకర్ . డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ పుష్పలత, డేర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ముస్తాక్ ,సెక్రటరీ డాక్టర్ ఫయాజ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ గులాం షరీఫ్, ట్రెజరర్ డాక్టర్ మన్సూర్ ఇలాహి , డాక్టర్ నియాజ్ ఫరాజ్ ,కోర్ కమిటీ మెంబర్ రబ్బానీ , డేర్ మహిళా విభాగం ఇన్ ఛార్జ్ డాక్టర్ నైమా సుల్తానా , డాక్టర్ అమేరా , డాక్టర్ రెహనా, డాక్టర్ అర్శిదా ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు వారి వేధింపులు భరించలేక కుటుంబంతో ఆత్మహత్యాయత్నం..

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 15 : వరంగల్ చౌరస్తాలో బ్యాంకు వారి వేధింపులు తట్టుకోలేక తమ దుకాణం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి ఓ కుటుంబ ప్రయత్నించింది. సంఘటన వివర్లోకి వెళితే చెల్పూర్ క్లాత్ స్టోర్ పేరు మీద వ్యాపారం చేస్తున్న చెల్పూరి బ్రదర్స్ తమ వ్యాపార అవసరం నిమిత్తం ఓ బ్యాంకులో లోన్ తీసుకోవడం జరిగింది. వ్యాపారంలో నష్టం రావడంతో వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది. దీనికి తోడు బ్యాంకు ఏజెంట్లు తమ దుకాణం వద్దకు వచ్చి ఇబ్బందుల గురి చేసి వేధించడంతో శనివారం నాడు తమ షాప్ ముందు ఒంటిమి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి ప్రయత్నం చేశారు మంటల్లో మండిపోతున్న వారిని కాపాడడానికి ఇరుగు పొరుగువారు ప్రయత్నం చేశారు. బాధితులను కాపాడేందుకు 100కు ఫోన్ చేయడం జరగింది బాధితులను హాస్పిటల్ తరలించగా ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తూన్నారు.




## కె.యు.లో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

ఖమ్మం, మార్చ్ 15 ( వాయిస్ టుడే ) : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు" నిర్వహిస్తున్నామని పి.డి.ఎస్.యు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరాపు లక్ష్మణ్ లు ఒక ప్రకటన లో తెలిపారు. పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ నందు పి డి ఎస్ యూ కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి వొంగూరి వెంకటేష్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరాపు లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని, వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వల హక్కులను కాలరాసే యూజీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విశ్వవిద్యాలయాల విద్య వ్యవస్థ నిర్వహణ అగమ్య గోచరంగా తయారైందన్నారు. నాణ్యమైన బోధన, పరిశోధనల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో విశ్వవిద్యాలయాలు తీవ్ర సంక్షోభంలో కోరుకుపోయి మూసివేత దిశగా పయనిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న కేయూ లో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## జర్నలిస్టుల డబ్బులు వాపస్ చేయాలి..

### టీ డబ్ల్యూ జె ఎఫ్ డిమాండ్

ఖమ్మం, మార్చ్ 15 ( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా కేంద్రంలోని కేసీఆర్ మ్యూచ్ వల్ కోఆపరేటివ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ( స్థంభాద్రి హౌసింగ్ సొసైటీ) సభ్యత్వం కోసం చెల్లించిన రూ.1100 వెనక్కి ఇచ్చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. నిబంధనల పేరుతో అనేకమంది జర్నలిస్టులకు సభ్యత్వాలు ఇవ్వలేదు. కొందరికి ఇచ్చినా ఆ సభ్యత్వాలు చెల్లుబాటయ్యే పరిస్థితి లేదు. కాబట్టి అనేక మంది జర్నలిస్టులు తాము చెల్లించిన సభ్యత్వ రుసుం రూ.1,100 వెనక్కి ఇచ్చేలా తోడ్పడాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీని ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల నిబంధనలకు లోబడి లేకున్నా నచ్చిన వారికి సొసైటీ పాలకవర్గం సభ్యత్వాలు ఇచ్చింది. నిబంధనల మేరకు ఉన్నా కొందరికి కావాలనే సభ్యత్వాలు ఇవ్వలేదనే ఆరోపణలు సొసైటీ పై ఉన్నాయి. ఇండ్ల స్థలాల కోసం 5 సంవత్సరాలు ఖమ్మం జిల్లాలో అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టు అయ్యి ఉండాలని, అలాగే ప్రస్తుత అక్రిడేటెషన్ ఖమ్మం నియోజకవర్గంలో ఉండాలని నిబంధన పెట్టారు. ఈ నిబంధనల మేరకు అక్రిడిటేషన్ ఉన్నా.. లేకున్నా దాదాపు 300 మంది నుంచి రూ.1,100 చొప్పున సభ్యత్వ రుసుం వసూలు చేశారు. అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు , డెస్క్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు రూ. పదకొండు వందలు చెల్లించారు. నగదు తీసుకున్న హౌసింగ్ సొసైటీ కొందరికి సభ్యత్వ రశీదులు ఇచ్చింది.. మరి కొందరికి ఇవ్వలేదు. కొందరికి అర్హత ఉన్నప్పటికీ సభ్యత్వం ఇవ్వలేదు. సభ్యత్వం ఇవ్వకపోవడానికి కారణం కూడా తెలుపలేదు. సొసైటీ భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో సభ్యత్వం డబ్బులను తిరిగి ఇచ్చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ చేసింది. నగదు వెనక్కి ఇవ్వని పక్షంలో జిల్లా కలెక్టర్ తో పాటుగా , కో ఆపరేటివ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి, బాధితుల తరఫున పోరాటం చేసేందుకు సిద్ధమని ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటించింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 16 మార్చి 2025

## కూపన్లు, వే బిల్ లేకపోతే ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టుకి హాజరు పరుస్తాం : తహశీల్దార్ సునీతా



ముదిగొండ మండలం మార్చి 15 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ, గంధసిరి మున్నేరు నుంచి తరలించే ఇసుక ట్రాక్టర్లు రూ.1500తో డీడీ తీసి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూపన్లను మంజూరు చేస్తున్నారు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వే బిల్లులు మంజూరు చేస్తున్నారు కానీ వే బిల్లులు,ఇసుక కూపన్లు లాంటివి లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టుకి సరెండర్ చేయడం జరుగుతుందని ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ భారత్ పాలిట రాచపుండే : తుషార్ గాంధీ

### ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదు



కోచి: మార్చ్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత్ పాలిట రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాచపుండేనని మహాత్మాగాంధీ మనుమడు తుషార్ గాంధీ శుక్రవారం పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలకు తానేమీ చింతించడం లేదని, క్షమాపణలు చెప్పాల్సిన అవసరమే లేదని ఆయన తేల్చి చెప్పారు. 'నేనన్నదానికి క్షమాపణలు చెప్పాలని వారు కోరుకుంటున్నారు. నా ప్రకటనను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. కానీ నేనది చేయను. ఒకసారి అన్న తర్వాత దాన్ని వెనక్కి తీసుకోవడంలో లేదా క్షమాపణ చెప్పడంలో నాకు నమ్మకం లేదు'అని తుషార్ గాంధీ చెప్పారు. ఎర్నాకులంలోని అలువాలో యూనియన్ క్రిస్టియన్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకోమ్ సత్యాగ్రహంలో పాల్గొన్న తర్వాత మహాత్ముడు మార్చి 18,1925న ఈ సంస్థను సందర్శించారు. ఆయన పర్యటన వందేళ్ళ వేడుకల సందర్భంగా కేంపస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తుషార్ ప్రసంగించారు. శివగిరి మాధమ్ వద్ద మహాత్ముడితో శ్రీనారాయణ గురు సమావేశం శత వార్షికోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రసంగంలో తుషార్,ఆర్ఎస్ఎస్‌పై పైవ్యాఖ్యలు చేశారు. తిరువనంతపురం శివార్లలో ఆర్ఎస్ఎస్,బిజెపి కార్యకర్తలు బుధవారం సాయంత్రం తుషార్ గాంధీని నిర్బంధించారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో దేశద్రోహులను ఎండగట్టాలన్న తన కృతనిశ్చయం మరింత బలోపేతమైం దని ఆయన వ్యాఖ్యానించారు. పైగా, ప్రతిపక్షాన్ని కూడా గౌరవించే సంస్కృతి మలయాళీలదని,ఇక్కడ ప్రజల హక్కులు పరిరక్షించ బడతాయని అటు వంటి కేరళలో ఇలాంటి సంఘటన జరగడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఈ తరహా విషపూరితమైన ప్రజలను రాష్ట్రం నుండి బయటకు పంపించాలన్నారు. స్వాతంత్ర్య పోరాటం కన్నా మరింత ముఖ్యమైనది ఈ పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు. మనందరికీ ఉమ్మడి శత్రువు వున్నారన్నారు.



## సీఐ శివ శంకర్‌ని కలిసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కోదాడ, మార్చ్ 15(వాయిస్ టుడే) కోదాడ పట్టణం లోని స్థానిక పోలీస్టేషన్ నందు నూతన సీఐగా బాధ్యతలను చేపట్టిన సీఐ శివ శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకే లతో సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేయటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం. పాండు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాస్ నాయుడు, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు. రమేష్,పాస్టర్ యెషయా, పాస్టర్. సుందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల. లక్ష్మీనారాయణ,రాంబాబు, పాలడుగు. సంజీవ్, నిఖిల్ రోషన్, అమరబోయిన. శ్రీకాంత్, పంది. శంకర్, తదితరులు పాల్గొన్నారు..



## పెద్ధపూర్ మల్లన్న జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్15: జగిత్యాల్ జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ధపూర్ లో మల్లన స్వామి జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతర ఏర్పాట్లను సమీక్షించి,ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు,పార్కింగ్ సౌకర్యాలు, అత్యవసర సేవలు,పోలీసు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీసీ కెమెరా పర్యవేక్షణ,ప్రత్యేక పోలీస్ బృందాలు,శాంతి భద్రతల పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల భద్రత,సౌకర్యం కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటించి,శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ మల్లన స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ,డిఎస్పి రాములు,సి.ఐ సురేష్,ఎస్.ఐలు శ్రీకాంత్,శ్యామ్ రాజ్,నవీన్ ఉన్నారు.

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### తీగల వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం , మార్చి -15 ( వాయిస్ టుడే ): ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు.

కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని, జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా, హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు.

180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని, బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు, 39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని , అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, చిన్న, చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోవడానికి వీలులేదని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డు ను 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు మంచి లాభం ఉంటుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. బైపాస్ రోడ్డు, కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు.

ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు. పొన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామని అన్నారు. ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి, అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం, వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామని అన్నారు.

సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు సహాయ, సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు, మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. హేమలత, ఈ.ఈ. యుగేందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్, జెఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం వేడుకలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 15: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ..........వినియోగదారులు చట్టాలను ఉపయోగించుకోవాలని వినియోగదారులు మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని 100 రూపాయల వస్తువులు కొంటె తప్పకుండా రసీదులు తీసుకోవాలని ఏవైనా మోసాలు జరిగితే కోర్టులను వినియోగదారుల ఫోరం లలో కేసులు వేసి లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఉదాహరణకు ఒక వ్యక్తి దుకాణంలో వస్తువు కొంటే 15 రూపాయలు ఎక్కువగా తీసుకున్నందుకు వి వినియోగదారుడు వినియోగదారుల ఫోరంలో కేసు వేస్తే15 లక్షల రూపాయలు జరిమానా విధించిందని తమిళనాడులో వినియోగదారుడు ఆర్టిసి బస్సులో డబ్బులు ఇచ్చి టికెట్ తీసుకుంటే ఒక రూపాయి కండక్టర్ ఇవ్వాల్సి ఉండగా టికెట్ మీద రూపాయి ఇవ్వాలని రాసి ఇస్తే అడుగుతే నేను రాసి ఇవ్వలేను అని చెప్పితే వినియోగదారుడు వినియోగదారుల ఫోరం లో కేసు వేస్తే ఆర్టీసీ డిపార్ట్మెంట్ కు 50 లక్షల జరిమానా విధించిందని తెలిపారు. ఉద్యోగస్తులు ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ....... రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే నేరుగా జడ్జి ని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి,సెక్రెటరీ వేణుగోపాల్, న్యాయవాదులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి,శేఖర్,రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు,కార్యదర్శి నందగోపాల్,న్యాయవాదులు జెడి సుధాకర్, రాజేందర్,రాజేశ్వర్ గౌడ్, గంగాధర్,మహేష్,వేణు,ప్రశాంత్ రిటైర్డ్ ఉద్యోగస్తులు వినియోగదారులు పాల్గొన్నారు.

## పోరు బాటలో సిపిఎం



కోదాడ, మునగాల: మార్చ్15 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా. మునగాల మండలం కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచాలని గ్రామాలలో రేషన్ కార్డులు, ఇండ్లు వికలాంగుల, వితంతు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు, రైతుబంధు రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రావులపెంట వెంకన్న, బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు, మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, మంద శ్రీరాములు పేరు బోయిన నాగలింగం, నూక లింగయ్య , రాంపంగు సైదమ్మ ,మేరీగ లక్ష్మి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాలకు దిక్సూచి కాన్షిరాం

### డాక్టర్ గ్రీష్మ , ఉపేంద్ర బాయి



ఖమ్మం, మార్చి 15 ( వాయిస్ టుడే )బీ దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు కాన్షీరామ్ దిక్సూచి అని గైనకాలజిస్ట్ గ్రీష్మ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి కొనియాడారు. శనివారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు , బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమ కారులు దివంగత కాన్షిరామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రాజ్యాధికార సదస్సు లో వారు మాట్లాడుతూ ... భారత దశంలో బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరం వలే ఈ అంశంలో విజయం సాధించిన మరొక మేధావి , పోరాటయోధుడు కనిపించడు అని కొనియాడారు . బిజెపి , కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే జాతీయ పార్టీలుగా ఉన్న రాజకీయ రంగంపై బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడమే కాకుండా ఆ పార్టీని దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో అధికారంలో తీసుకువచ్చిన ఘనత , దేశంలోనే అతిపెద్ద మూడవ జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చి పెట్టడం మామూలు విషయం కాదని అని అన్నారు. కాన్సిరాం నిబద్ధత , నిర్విరామ కృషి , పట్టుదల , విశ్వసనీయత , ఒక ఓటు ఒక నోటు నినాదం , భారతదేశ ముఖచిత్రంపై కాన్షిరాం చెరగని ముద్రతో పాటు భవిష్యత్తు నాయకుల పోరాటాలు, ఉద్యమాలకు ఒక గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే , చత్రపతి సాహు మహారాజ్ , పెరియర్ , రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలతో తీవ్రంగా ప్రభావితుడై బహుజన రాజ్యాధికార లక్ష్యాన్ని నిర్దేశించుకుని , జీవితాంతం తన ఆశ యా సాధనకు కృషి చేస్తూ .... దేశంలోని బహుజన గుండెల్లో చిరస్మరణీయ చిరస్థాయిని ఏర్పరచుకున్నారు అని వివరించారు. అనేక రకాల ఉద్యమాలు రక రకాల పోరాటాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఆయన నిబద్ధత , విశ్వసనీయత, పట్టుదల, దార్శనికత నుంచి స్ఫూర్తితో పాటు పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం అడుగుజాడలలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు ఆయన సూచించిన మేరకు ప్రణాళికలు అదేవిధంగా బామ్సె సేఫ్ ( ప్లే బ్యాక్ ) పేరుతో ఒక సంస్థను స్థాపించి ,ఉద్యోగ వర్గాలను సన్నద్ధ బహుజన సంఘటిత ఉద్యమాలను నిర్మించారని , చరిత్ర సృష్టించారని , వీటి స్ఫూర్తి ఆధారంగా ఉద్యమ కర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

# దేశ స్వాతంత్ర కోసం పోరాడి ప్రాణాలర్పించిన యువకిశోరాల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

## డీ వై ఎఫ్ ఐ, ఎస్ఎఫ్ఐ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 15: దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులో తన ప్రాణాన్ని ఉరి కొయ్యను ముద్దాడి వదిలిన భగత్ సింగ్ ఇంకా అతని మిత్రులు రాజ్ గురు, సూక్ దేవ్ వంటి యువకిషిరాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సభలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ ఉన్నామని వాటిలో విద్యార్థులు యువకులు భాగస్వాములు కావాలని ,జిల్లా కార్యదర్శులు కాళంగి హరికృష్ణ భయ్యా అభిమన్యు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మంచి కంటి భవన్లో వర్ధంతి సభల గోడపత్రికలను స్థానిక మంచి కంటి భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , నేటి యువత కూడా భారత దేశ స్వతంత్ర పోరాట స్ఫూర్తిని వారిలో ఇముడ్చుకొని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులు కావాలని , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , మహిళలను కాపాడుకోవాలనీ,ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికడుతూ , అందరికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పనకై నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ పోరాటంలో యువత విద్యార్థులు భాగస్వాములు కావాలని ,



కోరారు.భారతదేశ స్వతంత్ర పోరాటంలో అసువులు బాసిన వారి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేస్తూ , వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 15వ తారీకు నుండి 23వ తారీకు వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో చైతన్య సదస్సుల రూపంలో వారి వర్ధంతి సభలు జరుపుతున్నామని , అలాగే 23 వ తారీఖున జిల్లా కేంద్రంలో కాగడాల ప్రదర్శన భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, అన్ని మండల కేంద్రాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున భారతదేశ లౌకిక రాజ్యాంగ పరిరక్షణకే జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో దేశభక్తులు అందరూ అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమంలో, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు , మంద నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు , సుధీర్, కుమార్, శశి తదితరులు పాల్గొన్నారు.



## పెంద్ర అంజయ్య విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

పాలేరు,మార్చి 15 (వాయిస్ టుడే).... మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం ఆ స్కూల్ పూర్వ విద్యార్థి,సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య స్వంత ఖర్చులతో అందజేశారు. గత పదేళ్ళుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అంజయ్య పంపిణి చేస్తునే ఉన్నారు.అలాగే గత కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులందరికి ప్లేట్లు వితరణ చేయగా ఉన్నతగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించారు. అనాథ పిల్లలకు చదువు చెప్పిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జీళ్ళచెరువు పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాల కోసం కానీ, విద్యార్థుల కోసం ఏదైనా సహాయం కావాలని అడిగితే తక్షణమే స్పందించి సహాయం చేయడంలో పెంద్ర అంజయ్య ముందు వరుసలో నిలుస్తారని తెలిపారు. పెంద్ర అంజయ్య మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయలు జి.మల్లయ్య, కె. చంద్రశేఖర్, ఎన్. నర్సింహారావు, కె. కృష్ణయ్య, వై పద్మజ, అరుణ, నిరజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు



## ముత్తారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమదేవరపల్లి, మార్చి 15,( వాయిస్ టుడే): మండలంలోని ముత్తారం గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఊరడి జేపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఊరడి యుగంధర్ రెడ్డి, దేవరాజు శంకర్, మ్యాక స్వామి, ఏనుగు సత్తిరెడ్డి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## సంతోష్ కుమార్‌ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

పాలేరు, మార్చి 15 (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని రాజుపేట గ్రామంలో బైరిశెట్టి వెంకటేశ్వర్లు(లేట)– పద్మ కుమారుడు సంతోష్ కుమార్ కు శనివారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అక్షింతలు వేసి వేసి ఆశీర్వదించారు. అదే విధంగా అక్కడికి వచ్చిన గ్రామస్థులను పేరు పేరునా పలకరించి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకొన్నారు.కొద్దిసేపు వారితో మాట్లాడుతూ వరి పొలాలు ఎలా ఉన్నాయి, కోతలకు వచ్చాయా అని ఊరి నాయకులతో ముచ్చటించారు. ఇక ఏం పనులు చేస్తున్నారు,అంత బాగున్నారా అంటూ.. ఊరి ప్రజలతో మమేకం అయ్యారు.అనంతరం ఇటీవల కాలంలో ప్రమాదానికి గురైన బైరిశెట్టి పేద నాగయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు,పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య,మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడే కోదాడకు మంత్రులు ఉత్తమ్, తుమ్మల

కోదాడ ,మార్చ్ 15(వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడకు ఆదివారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావులు రానున్నారు. కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పెన్షనర్ల క్రీడా, సాంస్కృతిక కళా పోటీల ప్రారంభానికి వారి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు నిర్వాహకులు రావేల సీతారామయ్య పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి పెన్షనర్లు హాజరుకానున్నట్లు తెలిపారు.

## పాలేరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యాసురేష్ నాయక్



పాలేరు, మార్చి 15 (వాయిస్ టుడే )......... ఖమ్మం రూరల్ మండలం,తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్ పై శుక్రవారం రాత్రి బి ఆర్ ఎస్ గుండాలు వెనక నుండి రాళ్ళ తో దాడిని చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఇలాంటి సంఘటన పిరికి పందళ చర్యగా అభివర్ణించారు.తక్షణమే దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను అరెస్ట్ చేసి,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ శాఖకు విన్నవించారు.

## ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్రంలో 103వ స్థానం సాధించిన యువకునికి ఘన సన్మానం

### ఘనంగా సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డిల కుమారుడు గ్రూప్ టు ఫలితాలు రాష్ట్రంలో 103 స్థానం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మణికంఠ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ మణికంఠ రెడ్డి జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని అంతేకాకుండా తన పుట్టిన హుస్నాబాద్ ప్రాంతానికి భవిష్యత్తులో వన్నె తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు అంతేకాకుండా విద్యార్థులంతా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని అనేక పోటీ పరీక్షలను సన్నద్ధం అవ్వాలని హుస్నాబాద్ ప్రాంతానికి మరి ఎంతో మంది విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడాలని తెలియజేశారు మణికంఠ రెడ్డి జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకున్నట్టుగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు పున్నసది ఐలేని శంకర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు విశ్వతేజ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరాం 91వ జయంతి ఉత్సవాలు

### బహుజన వాదాన్ని భారత దేశంలో మొదటిసారి గొంతు విప్పిన నాయకుడు

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు హుస్నాబాద్ పట్టణం అక్కన్నపేట చౌరస్తాలో బహుజన సమాజ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి కార్యక్రమాలు హుస్నాబాద్ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీ నాయకులు కూడా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కొరకు కేంద్ర ప్రభుత్వ మిలిటరీ రంగంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న ఆయన ఉద్యోగాన్ని రాజీనామా చేసి పలు రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర చేసి బలహీన వర్గాలను చైతన్యం చేయడం జరిగింది. తన కుటుంబ పెద్దలు ఉద్యోగాన్ని రాజీనామా చేయడం ఏమిటి అని అడిగితే, బహుజనుల హక్కుల కొరకు పోరాటం చేయడానికి ఉద్యోగాన్ని రాజీనామా చేశాను.. నేను కూడా చనిపోయాను అని అనుకోండి అని, ఇక జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటానని తెలపడం జరిగింది. ఆయన పోరాట ఫలితంగానే ఉత్తర ప్రదేశ్ లో బహన్ జీ మాయావతి ముఖ్యమంత్రిగా నాలుగు సార్లు పనిచేశారు. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టి బీసీలు మైనార్టీ లు అగ్రవర్ణ పేదలు ఐక్యమత్యంగా ఉంటే అధికారం ఎప్పుడూ మన చేతుల్లోనే ఉంటుందని టిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఈ సందర్భంగా ఐలేని మల్లికార్జున్ రెడ్డి గారు మాట్లాడారు. సందర్భంగా రాష్ట్ర బీసీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చేది బీసీల ప్రభుత్వమేనని మాట్లాడటం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, బీఎస్పీ పార్టీ భీమదేవరపల్లె మహిళా అధ్యక్షులు పులి నీరజ, మాజీ కౌన్సిలర్ బీసీ నాయకులు ఇంద్రాల సారయ్య, శ్యామ్ సుందర్, మల్లం విక్రం, తదితరులు పాల్గొన్నారు.




## ర్యాంకులు సాధించిన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, మార్చి15( వాయిస్ టుడేప్రతినిధి.). సూర్యాపేట కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్స్ పరీక్షలలో బాగా చదువుకొని ,తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చి, జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తెచ్చిన ఆ నలుగురుని కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ వారితో మాట్లాడుతూ మీరు ఎంచుకొనె ఉద్యోగం ప్రజలకు సేవ చేసే విధంగా, మీ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని ,మనం ఎక్కడ నుండి వచ్చాం అనికాకుండా, ఏమి చేయాలనుకున్నామనేది ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్పాడు మండలం మహ్మదాపురం గ్రామం నుండి గ్రూప్ 2 పరీక్షలలో నాలుగో ర్యాంకు సాధించిన శ్రీరామ్ మధు, నూతనకల్ మండలం చిలపకుంట్ల గ్రామం నుండి 63 ర్యాంకు సాధించిన మద్దిడి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన 293 ర్యాంకు సాధించిన మాణిక్యం వేణు, మహమ్మదాపురం గ్రామం నుండి 326 ర్యాంకు సాధించిన శ్రీరామ్ నవీన్ లతో వారి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. తను ఐఏఎస్ కావడానికి కష్టపడ కష్టపడిన తీరును వారికి కలెక్టర్ వివరించారు, మనసుపెట్టి చదివితే ఎదైన సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .జిల్లాలోని గ్రూప్ టు పరీక్షలలో విజయం సాధించిన ఈ నలుగురు రైతు కుటుంబాలను నుండి రావడం చాలా సంతోషకరంగా ఉందని తమ తల్లిదండ్రుల కోర్కెలను నెరవేర్చిన వారయ్యారని కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఓ వీవి అప్పారావు కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడే విద్యుత్ సరఫరాలో అంతరాయం



నడిగూడెం ,మార్చి15 (వాయిస్ టుడే ప్రతినిధి) మార్చి 16న సిరి పురం సబ్ స్టేషన్ లో అత్యవసర మరమత్తులు కారణం గా రేపు ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు సిరిపురం , శ్రీ రంగపురం , వల్లపురం ఫీడర్స్ పరిధి లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును. కావున గ్రామాల ప్రజలందరూ సహకరించాలని నడిగూడెం విద్యుత్ శాఖ ఏఈ కే సైదయ్య కోరారు.

## ఉద్యోగుల సమస్యల,పరిష్కారం కోసం మనమంతా ఒకటైనిలవాలనిపిలుపు



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 15: శనివారం రోజు మధ్యహ్నం బోజన విరామ సమయంలో బాన్స్వాడ ఆర్టీసీ డిపోలోతెలంగాణ ముదిరాజ్,ప్రభుత్వ ఉద్యోగుల సంఘం,ఆధ్వర్యంలోఆయన 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.అనంతరం,ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులుగా వున్న ఏకైక జాతి ముదిరాజ్ జాతి అని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రిజర్వేషన్ లేకపోవడం వల్ల ముదిరాజ్ జాతి కి తీవ్రఅన్యాయం జరుగుతుందన్నారు.అందుకే BC-A .. Go No. 15 సాధనకు యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో తెనుగు జాతి మూలవాసులని.. తెనుంగు జాతి వల్లే తెలుగు భాష పుట్టిందని చరిత్ర లో ఉందన్నారు. దానుజైముత్రరాజ్ శిలా శాసనం లో ఇట్టి విషయం వుందన్నారు.

తెనుగుఉగాది ని గ్రామ గ్రామాన ఘంఘగాజరపాలని పిలుపు నిచ్చారు. జాతీ నిర్మాణానికి ప్రతీ ఒక్క ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగి తన వంతు కృషి చేయాలనికోరారు 2.5 లక్షల రూపాయల ఖర్చుతో 2025 సంవత్సరం క్యాలెండరులను ముద్రించామన్నారు. జాతి వాట కోసమే,ప్రభుత్వంతో మన కొట్లాట అని తెలిపారు మనందరి కుటుంబాల కలయికతోనే ముదిరాజ్ జాతి అంతర్భావం అని ఆయన అన్నారు. సోయితో మన కుటుంబాల హక్కుల కోసం భవిష్యత్ తరాల వారికి కోసం జరిగే ఈ పోరాటంలో అందరం కలిసి కట్టుగా పని చేయాలని,ఆయనసూచిస్తున్నారు. యువత,మహిళల కోసం కలిసి కట్టుగాఉద్యమించాలనిపిలుపునిచ్చారు. లిఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మనమంతా ఒకటై నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో

బాన్సువాడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు సోమేశ్వర్ నాయని శంకర్. ముదిరాజ్ 2 శ్రీనివాస్ ముదిరాజ్ .రామస్వామి శ్రీనివాస్ ముదిరాజ్.శంకర్ ముదిరాజ్. నరేష్ ముదిరాజ్. ప్రమోద్ ముదిరాజ్. సంజయ్ ముదిరాజ్. లక్ష్మీనారాయణ ముదిరాజ్. బలచంద్రంముదిరాజ్, పండరి ముదిరాజ్ శ్రీనివాస్,ముదిరాజ్ బీబీపేట మండల్ సంబంధించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పోస్టర్ ఆవిష్కరణ గడపడం జరిగింది

## ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 15: పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానాన్ని ఆయన పరిశీలించి ఐ ఎఫ్ పి ప్యానల్ పై బాల్య వివాహాల అనర్థాలు అన్న అంశం పై పోస్టర్ ను తయారు చేయించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాజు, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవి సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి దయర్థా హృదయంను చాటుకున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వ సమాజ్ కమిటీ కో. కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 15: నిన్న షేక్ సలీం అనే వ్యక్తి ఒక వాట్సాప్ గ్రూప్ నందు తాను%ఉ% తన కుటుంబం ఆకలితో ఈ పవిత్రమైనా రంజాన్ మాసంలో పస్తులుంటున్నమనీ, మీకు తోచిన సహాయం చెయ్యమనీ కోరడంతో తక్షణమే ఆ మెసేజ్ కూ ఆదే ప్రవీణ్ కుమార్ గారు స్పందించి వారికీ నెలన్నారాకు తినడానికి సరిపడ సరుకులను అందించడంతో పాటు ఆర్థిక సహాయంను కూడా చెయ్యడం జరిగింది, ఈ తోటి వారి ఆకాలిని తీర్చే మంచి కార్యక్రమంలో ఈర్ల శేఖర్, వేముల దేవిదాస్, స్వర్గం రమేష్, పాశకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు..

